
ఆదివారం 17 ఆగస్టు 2025 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**లచ్చన్న త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం**
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

2

**ఏసీఏ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని చిన్ని**
- కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్

14



## గౌతు లచ్చన్నే.. ఒక ఉద్యమ స్ఫూర్తి

**జయంతి సందర్భంగా నివాళి అర్పించిన సీఎం**

అమరావతి (చైతన్య రథం): ఉద్యమ స్ఫూర్తికి, కార్యదక్షతకు, సాహసానికి ప్రతీక సర్దార్ గౌతు లచ్చన్న అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. లచ్చన్న జయంతి సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'అణగారిన వర్గాల తరపున నిలబడి గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించే అవకాశం కూటమి ప్రభుత్వానికి రావడం ఎంతో గర్వకారణం. సర్దార్ లచ్చన్న జయంతి సందర్భంగా ఆ మహానుభావుని ఉద్యమ చరిత్రను స్మరించుకుందాం' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



## బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

**- పలు ఉద్యమాలకు నేతృత్వం వహించిన గొప్ప నాయకుడు**


**- పేదల కోసం పోరాడిన గొప్ప నేత - మంత్రి లోకేష్ ఘన నివాళులు**

అమరావతి (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధులు, బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు కొనియాడారు. గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా శనివారం ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి లోకేష్ ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయాలకు అతీతంగా పేదల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి లచ్చన్న అని అంతకు ముందు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, బలహీన వర్గాలు, రైతు, కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించిన గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరం కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## దూరదృష్టికి నిజరూపం వాజపేయి

**నివాళి అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): దూరదృష్టికి నిజరూపమే అటల్ బిహారీ వాజపేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. మాజీ



ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'దూరదృష్టి, ధైర్యసాహసాలకు ఆయన ప్రతిరూపం. దేశమే ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి జీవితాంతం పనిచేసిన మహనీయుడు వాజపేయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నాడు ఆయన అందించిన సహకారం తెలుగు జాతి ఎప్పటికీ విస్మరించదు. రాజకీయాల్లో హుందాతనానికి నిర్వచనంగా నిలిచిన ఆ మహానేత వర్ధంతి సందర్భంగా నివాళి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# స్త్రీశక్తి.. సూపర్ సక్సెస్!



- పెరిగిన ప్రభుత్వ ప్రతిష్ట
- రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి ఉచిత బస్సు ప్రయాణం
- మహిళల్లో పట్టరాని ఆనందం
- ఉద్యోగినులకు ఊరట
- రోజువారీ పనులకు వెళ్లేవారికి వెసులుబాటు
- చిరువ్యాపారాలు చేసుకునే మహిళలకు చేదోడు
- జగన్, వైసీపీ ముఠాకు కడుపుమంట

*స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం గ్రాండ్ సక్సెస్ అయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం శనివారం నుండి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. ఈ పథకంతో సర్కారు ప్రతిష్ట ఒక్కసారిగా పెరిగిపోయింది. కూటమి ప్రభుత్వంపై మహిళలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన ఉచిత బస్సు పథకానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన స్పందన వచ్చింది.*

2

# మహిళా సాధికారతను చాటుదాం

- **ఉచిత బస్సు టిక్కెట్‌తో సెల్ఫీదిగి షేర్ షేయండి**
- **సోదరీమణులకు మంత్రి లోకేష్ పిలుపు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి #FREEbusTiketsSelfieకి ట్యాగ్ చేస్తూ షేర్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు టికెట్ అనేది నమ్మకానికి నిదర్శనం... స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీకగా పేర్కొన్నారు. ఇది కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు.. స్వాతంత్ర్యం, సమానావకాశాలకు ప్రతిరూపం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.




## ఉద్యమాల నిప్పుకణిక సర్దార్ గౌతు లచ్చన్న

- పోరాటాలే ఊపిరిగా బతికిన నాయకుడు
- అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి
- ఆయన జీవితం యావత్ జాతికి స్ఫూర్తిదాయకం
- లచ్చన్న జయంతి వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడు



4

## సర్దార్ గౌతు లచ్చన్న జీవితం అందరికీ ఆదర్శం

- బీసీలకు అండగా కూటమి ప్రభుత్వం
- గీత కార్మికులకు ఉపాధి పెంచేలా నూతన ఉత్పత్తులు
- ఆదరణ 3.0 పథకం ద్వారా మోపెడ్లు అందజేత
- లచ్చన్న జయంతి ఉత్సవాల్లో బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

5



# స్త్రీశక్తి.. సూపర్ సక్సెస్!

- పెరిగిన ప్రభుత్వ ప్రతిష్ఠ
- రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి ఉచిత బస్సు ప్రయాణం
- మహిళల్లో పట్టరాని ఆనందం
- ఉద్యోగినులకు ఊరట
- రోజువారీ పనులకు వెళ్లేవారికి వెసులుబాటు
- చిరువ్యాపారాలు చేసుకునే మహిళలకు చేదోడు
- జగన్, వైసీపీ ముఠాకు కడుపుమంట



అమరావతి (చైతన్యరథం): స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం గ్రాండ్‌సక్సెస్ అయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రారంభించిన స్త్రీశక్తి పథకం శనివారం నుండి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. ఈ పథకంతో సర్కారు ప్రతిష్ట ఒక్కసారిగా పెరిగిపోయింది. కూటమి ప్రభుత్వంపై మహిళలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన ఉచిత బస్సు పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన స్పందన వచ్చింది. శుక్రవారం సాయంత్రం ఈపథకం ప్రారంభమైన తరువాత 30 గంటల్లో 12 లక్షల మందికి పైగా మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. పథకం తొలిరోజు ఉచిత బస్సు ప్రయాణాలతో రూ.5కోట్ల మేర మహిళలు ఆదా చేసుకున్నారు. ఈనెల 18తేదీ సోమవారం నుంచి పని దినాలు కావడంతో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రయాణించే అవకాశం ఉండటంతో బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉంది. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు.. వారి గౌరవాన్ని పెంచే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 2.62కోట్లమంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. పథకం అమలుకు నెలకు రూ.162కోట్లు, ఏడాదికిరూ.1,942 కోట్లు ఖర్చవుతుంది. ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు పలువురు మాట్లాడుతూ తాము ఈ సౌకర్యాన్ని అస్సలు ఊహించలేదని చెప్పారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చినా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అమలు చేయటం కష్టమనుకున్నామని, అయినప్పటికీ ప్రభుత్వం తమకు ఉచిత బస్సును అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని పలువురు ఉద్యోగినులు తెలిపారు. మరికొందరు మహిళలు మాట్లాడుతూ తమకు కనీసంలో కనీసం రూ.2వేల చొప్పున నెలకు ఆదా అవుతుందని పేర్కొన్నారు. తాము పనులపై రోజూ 20 నుంచి 25 కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తామని దీనికి రోజుకు 70 రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వచ్చేదని ఇప్పుడు ఆ సొమ్ము మిగులుతుందని తెలిపారు. దీంతో నెల మొత్తం మీద 2000వరకు ఆదా అవుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మహిళలు ఎక్కడనుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం 8 వేల పైచిలుకు బస్సులను ఏర్పాటు చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు సహా ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటికి గ్రామ స్థాయి నుంచి నగర, పట్టణ స్థాయి వరకు మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పొద్దు పొద్దున్నే పనులకు వెళ్లేవారు,కార్యాలయాలకు వెళ్లేవారు కూడా ఉచిత బస్సును వినియోగించుకుంటున్నారు.

## కదులుతున్న పునాదులు.. గంగవెర్రులు

సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్ అవుతుంటే జగన్‌రెడ్డికి, వైసీపీ ముఠాకు కంటిమీద కునుకు రావటం లేదు. నిజానికి ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించినప్పుడు వాటిని అమలు చేయటం కష్టమని జగన్ రెడ్డి అనుకున్నాడు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థను ఐదేళ్ల తన పాలనలో కోలుకోలేని విధంగా కుళ్లబొడిచి వెళ్లినందున..తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయటం అసాధ్యమని జగన్‌రెడ్డి గుడ్డి నమ్మకంతో ఉన్నాడు. అయితే సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక తన అపార అనుభవంతో ఆర్థిక చిక్కుముళ్లు విప్పుకుంటూ ఒకటొకటిగా సూపర్ సిక్స్ హామీలు అమలుచేస్తున్నారు. అసలు రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు నాంది పలికిందే టీడీపీ ప్రభుత్వాలు అనే విషయాన్ని మరిచి..సంక్షేమ పథకాలపై సర్వ హక్కులు తనకు మాత్రమే ఉన్నాయనే పిచ్చి భ్రమలో ఉన్న జగన్‌కు ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలవుతుండటంతో తన కాళ్లకింద నేల కదిలిపోతున్న దశలో గంగవెర్రులెత్తుతున్నారు.

## ఫేక్ ప్రచారమే అజెండా

అందుకే ప్రభుత్వం ఏ కార్యక్రమం ప్రారంభించినా అందులో మంచి గురించి ఆలోచించకుండా అడ్డగోలుగా ఫేక్ ప్రచారం చేయటమే వైసీపీ నేతలు, పేటీఎం బ్యాచ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకం ప్రారంభిస్తే.. మూడు సిలిండర్లూ ఒకేసారి ఇవ్వటం లేదని యాగీ చేశారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు పిల్లలు ఉన్నా అందరికీ రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమచేస్తే..ఏవేవో లెక్కలు తీసుకొచ్చి అందరికీ ఇవ్వటం లేదంటూ నీలి, కూలి మీడియాలో కథనాలు వండివార్చారు. ఇప్పుడు స్త్రీ శక్తి పేరుతో ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై దుష్ప్రచారం ప్రారంభించారు. ఎక్కడెక్కడి వీడియోలో తెచ్చి చూడండి..ఉచిత బస్సు అని పెట్టారు కానీ ఎక్కించుకోవడం లేదని రచ్చచేశారు. ఏసీ బస్సుల్లో ఎందుకు ఫ్రీ లేదు.. పేదలు ఏసీ బస్సుల్లో వెళ్లకూడదా అన్న అతి తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. ఏసీ, వోల్వో,గరుడ,నాన్-స్టాప్ బస్సుల్లో ఈ పథకం అమలు చేయడం లేదంటూ, ఏ బస్సులోనైనా ఫ్రీ అని చెప్పి కొన్ని బస్సులకే పరిమితం చేశారని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఫ్రీ ప్రయాణం అని చెప్పి ఈ ఆంక్షలతో పలు బస్సులు మారితే తప్ప ప్రయాణించలేని పరిస్థితి కల్పించిందని వైసీపీ సన్నాయి నొక్కులు నొక్కుతోంది. స్త్రీశక్తికి అనుమతించిన బస్సుల్లో శ్రీకాకుళం నుంచి తిరుపతికి వెళ్లగళరా అని తప్పుడు విమర్శలు చేస్తోంది.

## ఆర్థిక చేయూత కోసమే..

స్త్రీశక్తి పథకం ఉద్దేశం మహిళలపై ఆర్థిక భారం తగ్గించేందుకే తప్పవిలాసయాత్రలు చేయడానికి కాదు. ఈ విషయం మహిళలకు అర్థమయింది. కానీ వైసీపీ పేటీఎం బ్యాచ్‌కే ఇంకా అర్థంకావటం లేదు. రాష్ట్రంలో ప్రధాన నగరాలు, పెద్ద పట్టణాల్లో, వాటి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న మహిళలు, విద్యార్థినులు... చదువులు, ఉద్యోగాలు, చిరు వ్యాపారాలు, రోజువారీ కూలిపనులు చేసుకునేందుకు రోజూ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. వారందరికీ స్త్రీశక్తి పథకంతో ఎంతో ఉపశమనం లభిస్తుంది. వారందరూ ఈ పథకంతో చాలా సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కాగా స్త్రీశక్తి పథకం ఉపయోగించుకొని మహిళలు తీర్థయాత్రలకు కూడా వెళ్ళవచ్చు. ఉదాహరణకు శ్రీకాకుళంలో నివసిస్తున్న మహిళలు విజయవాడ కనకదుర్గమ్మని దర్శించుకోవడానికి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఒకవేళ డైరెక్ట్ బస్సులు దొరక్కపోతే టికెట్ కొనవలసిన అవసరం లేదు కనుక రెండు బస్సులు మారవచ్చు. వాస్తవానికి రైలుతో పోలిస్తే బస్సు ప్రయాణం కొంత ఇబ్బందికరంగానే ఉంటుంది. అందుకు సిద్ధపడి బస్సు ఎక్కుతున్నప్పుడు రెండు బస్సులు మారడం పెద్ద కష్టమేమీ కాదు. స్త్రీశక్తి పథకంపై వైసీపీ ఇంకా విమర్శలు కొనసాగిస్తే దీని వలన లబ్ధి పొందుతున్న మహిళలే ఛీ కొడతారు.

## ఎంతో ఆలోచించి పకడ్బందీగా..

ఉచితబస్సు పథకాన్ని ప్రారంభించి ఒక్క రోజు మాత్రమే అయింది. అందులో లోటుపాట్లు ఏమైనా ఉంటే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సవరించుకుని పూర్తి స్థాయిలో మహిళలకు మెరుగైన సేవలు అందిస్తుంది. అన్న క్యాంటీన్లు అద్భుతంగా నడుస్తూండటమే దీనికి ఉదాహరణ. వాస్తవానికి ఈ పథకం అమలుపై ప్రభుత్వం అనేక సార్లు యోచించింది. ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి..ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిపోయినా.. ఇంకా ఉచిత బస్సును ప్రారంభించలేదని.. మహిళలను మోసం చేస్తున్నారని.. జగన్ స్వయంగా అనేక సందర్భాల్లో ఆరోపించారు. దీంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెరవకుండా స్త్రీ శక్తి పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈ పరిణామాలపై మహిళా లోకం.. ఆనందం వ్యక్తం చేస్తోంది. మరీ ముఖ్యంగా సీఎం చంద్రబాబుపట్ల కృతజ్ఞత చాటుతోంది. ఏది ఏమైనప్పటికీ చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ కొట్టేస్తున్నారు. వీటితో వైసీపీ ఓటు బ్యాంకు తారుమారు అవుతోందనే భయంతో కోడిగుడ్డుకి ఈకలు పీకుతున్నారు.స్త్రీశక్తితో జగన్ ఇలాగే ఆటలాడుకుంటే ఏదో రోజు వాళ్ళే బుద్ధిచెపుతారు. వైసీపీ ఎంత ఆయాసపడినా ఉపయోగం ఉండదు.తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలే తరిమి కొడతారు.

### ఒక కుటుంబానికి ఒక రోజు లబ్ధి రూ.1160

డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా అంబాజీపేట నుంచి విజయవాడ ప్రయాణించిన ఐదుగురు సభ్యుల (ముగ్గురు మహిళలు, ఇద్దరు బాలికలు) కుటుంబానికి స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం పథకంలో రూ.1160లబ్ధి చేకూరింది. రూపాయి ఖర్చు లేకుండా సురక్షితంగా బెజవాడ చేరుకున్నామంటూ ప్రభుత్వానికి ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది.




# లచ్చన్న త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం


- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- టీడీపీ కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతి

మంగళగిరి(చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, తెలుగు ప్రజల పోరాట యోధుడు గౌతు లచ్చన్న జయంతి వేడు కలు శనివారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం లచ్చన్న జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.వెనుకబడిన ప్రాంతం నుంచి వచ్చిన గౌతు లచ్చన్న నాడు ఈ దేశం కోసం పాలకులను ఎదురించి భానిస సంకెళ్ల నుంచి విముక్తి కలిగించాలని చేసిన పోరాటాలను నేటి యువతస్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనేకాకుండా స్వాతంత్ర్యం అనంతరం వెనుకబడినవర్గాల హక్కులకోసం కూడా జీవితాంతం పోరాడిన నాయకుడని గుర్తు చేశారు.ఆయన త్యాగస్ఫూర్తి, ప్రజాసంకల్పం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. గౌతు లచ్చన్న ఆశయాలు, ఆయన కలల సమాజం సాధనకు తెలుగుదేశంపార్టీ కట్టుబడి పనిచేస్తుందని పల్లా స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవులు, కేంద్రకార్యాలయ కార్యదర్శి పరుచూరి ఆశోక్‌బాబు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, తాళ్ల వెంకటేష్ యాదవ్, పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దార్శనిక నేత వాజ్‌పేయి

**- ప్రధానిగా ఆయన సేవలు చిరస్మరణీయం**
**- మంత్రి లోకేష్ నివాళులు**



అమరావతి (చైతన్యరథం): భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులు అర్పించారు. నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకూ కట్టుబడిన వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. దుర్భర అన్ని కష్టాలను ఓర్పుతో భరిస్తూ అద్భుతమైన దార్శనికత ప్రదర్శించారన్నారు. ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలు మార్చారు. వాజ్‌పేయి దూరదృష్టి కారణంగా దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేసేందుకు పటిష్టమైన పునాది ఏర్పడింది. పార్లమెంట్ లోపలా వెలుపలా తనదైన ప్రసంగాలతో అందరినీ మంత్రముగ్ధులను చేసేవారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

# శ్రీకృష్ణుడి బాటలో నడుద్దాం

**- మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): శ్రీకృష్ణుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు శ్రీకృష్ణుడు అవతరించిన పర్వదినం శ్రీకృష్ణ జన్మాష్టమి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# శ్రీకృష్ణుడి ధర్మ మార్గమే టీడీపీ బాట

**రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు - టీడీపీ కార్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి**



మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని గోపాలకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ధర్మానికి అండగా నిలిచి సమాజానికి న్యాయం చేశాడు. గీతా సూత్రాలు యుగయుగాల పాటు మనకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. టీడీపీ కూడా అదే మార్గాన్ని అనుసరిస్తోందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో సుపారిపాలన అందిస్తున్నారు. 40రోజుల్లో సుపారిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా కోట్లాది ప్రజల ఇళ్లను సందర్శించి వారి అభి ప్రాయాలను సేకరించామని పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ హామీలలో 90 శాతం అమలు చేయడం ద్వారా ప్రభుత్వ నిబద్ధతను చూపించామన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ప్రారంభించిన స్త్రీశక్తి ఉచిత బస్సు సేవ లక్షలాది కుటుంబాలకు ఊరటనిస్తోంది. ఇదిమహిళల గౌరవానికి, భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని స్పష్టంచేశారు. గత ప్రభుత్వంలో అణచివేత, అరాచకాలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు రాష్ట్రంలో స్వేచ్ఛా వాతావరణం నెలకొని సంక్షేమం, అభివృద్ధి సమప్రాధాన్యంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అశోక్‌బాబు, నేతలు పరుచూరి కృష్ణ,పార్టీ ప్రధానకార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు, పుస్తకాలు పంపిణీ చేశారు.



# అభివృద్ధి, సంక్షేమంలో రాజీ లేదు

- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం
- వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత, రైతులకు అండగా సీఎం చంద్రబాబు
- టీడీపీ హయాంలోనే కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ప్రకాశం జిల్లా సింగరాయకొండలో కోలాహలంగా కొండపి ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారం



సింగరాయకొండ (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో కోలాహలంగా కొండపి ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు డా. స్వామి, బీసీ జనార్దన్ రెడ్డి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ముందుగా పాకల రోడ్డు నుంచి సింగరాయకొండ హై స్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లి వందనం ఇచ్చాం. ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్లు మెగా డీఎస్సీతో 16 వేల పోస్టుల భర్తీ.. ఇలా అన్ని హామీలు అమలు చేస్తున్నాం. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సీఎం చంద్రబాబు రైతులకు అండగాఉంటున్నారు. ఒంగోలు మేజర్ కెనాల్ నుంచి 0.6 టిఎంసిల సాగర్ జలాలు కొండపి నియోజకవర్గానికి ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మలకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కొండపి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి హయాంలోనే. ఇప్పటికే రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తోందని మంత్రి డా.డోలా స్వామి అన్నారు.

# తెలుగువారి పోరాటానికి ప్రతీక లచ్చన్న



- బడుగుల కోసం పోరాటం అసామాన్యం
- గత ఐదేళ్లు బీసీలను వేధించి హింసించారు
- కూటమి వచ్చాకే వారికి స్వాతంత్ర్యం వచ్చింది
- జయంతి వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ(చైతన్యరథం): తెలుగువారి పోరాటానికి నిలువెత్తు రూపం సర్దార్ గౌతు లచ్చన్న అని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిదర్శనమన్నారు. లచ్చన్న లాంటి పోరాట యోధుడు మన తెలుగువారు కావడం మన అదృష్టం. చట్ట సభల్లో సిద్ధాంతాలపై పోరాడిన ఘనత గౌతు లచ్చన్నకే సాధ్యం. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని హరించి ప్రజల హక్కులను కాలరాశారు. ప్రశ్నించే బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులపై కేసులు పెట్టి వేధించారు. బీసీ నాయకులు అచ్చెన్నాయుడు సహా అనేక మందిపై కేసులు నమోదు చేశారు. నాపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టారు. గౌతు లచ్చన్న వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన గౌతు శిరీషపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. బీసీలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కల్లుగీత కార్మికులకు మద్యం షాపు లు, బార్లలో 10 శాతం రిజర్వేషన్, హ్యాండ్ లూంకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాం. బీసీలను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

# బడుగుల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న




- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- 116వ జయంతి సందర్భంగా నివాళి

రాజమండ్రి(చైతన్యరథం): గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా రాజమండ్రి వై జంక్షన్‌లో ఆయన విగ్రహానికి మంత్రి కందుల దుర్గేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న జయంతి వేడుకలను జీవో నెం.83 ద్వారా అధికారికంగా నిర్వహించుకునే అవకాశంకల్పించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లచ్చన్న ఆశయాల సాధనకు కృషి చేస్తున్న గౌడ,శెట్టిబలిజ సంక్షేమ సంఘాలను అభినందించారు.ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటంచేసి తను నమ్మిన సిద్దాంతంకోసం ఎక్కడా రాజీపడకుండా బడుగులకు దిక్సూచిగా నిలిచిన గౌతు లచ్చన్న స్ఫూర్తిదాయకమైన జీవితచరిత్రను భావితరాలకు తెలపాల్సిన అవసరముందని అన్నారు. ఆయన జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు.బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేసిన సర్దార్ గౌతు లచ్చన్నను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. గౌతు లచ్చన్న పేరు వింటేనే ఉద్యమానికి నిలువెత్తు రూపం. భారతదేశ రాజకీయాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన మహనీయులు గౌతు లచ్చన్న అని గుర్తుచేశారు.సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో 7పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా నెగ్గారని, మంత్రిగా కూడా చేశారని వివరించారు. కల్లుగీత కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకు కృషి చేశారని పేర్కొన్నారు. 96 సంవత్సరాల తన జీవిత కాలంలో రాష్ట్ర ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశారని నాడు పలాసలో ఒక్కడే అఖిల భారత కిసాన్ సభను నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. మెట్రిక్యులేషన్ చదువుతున్న సమయంలో మహాత్మా గాంధీజీ పిలుపుమేరకు ఉద్యమంలోకి అడుగు పెట్టారని, అనేక పర్యాయాలు ప్రజల కోసం జైలుకు వెళ్లారని వివరించారు.

# ఉద్యమాల నిప్పుకణిక సర్దార్ గౌతు లచ్చన్న

- పోరాటాలే ఊపిరిగా బతికిన నాయకుడు
- అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి
- రైతులు, వెనుకబడిన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు
- ఆయన జీవితం యావత్ జాతికి స్ఫూర్తిదాయకం
- జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది
- లచ్చన్న జయంతి వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ (చైతన్యరథం): సమాజంలో అసమానతలను తొలగించేందుకు డా. సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలురోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గౌతు లచ్చన్న పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటున్నామన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 116 జయంతిని బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు హాజరై సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో గౌతు లచ్చన్న పేరు అజరామరం అని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, రైతు కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న అని అన్నారు. తెలుగునాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన రోజుల నుండే లచ్చన్న జీవితానికి ఉద్యమాలే పునాది అన్నారు. సాదాసీదా కుటుంబంలో పుట్టినా, లక్ష్యమున్న నాయకుడిగా ఎదిగి, న్యాయం కోసం దృఢంగా నిలబడిన లచ్చన్నకు "సర్దార్" అన్న బిరుదును ప్రజలే అందచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఎప్పటికీ మాయమవని వెలుగుదీపంలా ఆయన కీర్తి నిలిచిపోయిందని, నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఈ మూడు గౌతు లచ్చన్న వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు.

### యావత్ జాతికి స్ఫూర్తిదాయకం

ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన లచ్చన్న, యావత్ జాతికి స్ఫూర్తి ప్రదాతగా అని మంత్రి అచ్చెన్నాయుడు అభివర్ణించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం స్థిరంగా నిలబడతాయి. లచ్చన్న ఆలోచనలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఆధునికత, గ్లోబలైజేషన్ ప్రభావంతో మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం చేయాల్సిన సమయం ఇది. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన జీవితం ద్వారా త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో సర్దార్ గౌతు లచ్చన్న ఒకరు. ఆయన జీవితం మొత్తం పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితం చేశారు. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యశీలి ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ. సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని ధీరత్వం ఆయన సొంతం. రాజకీయాలను ఆయన అధికారం కోసం ఒక మార్గంగా చూడలేదు. ప్రజాసేవ కోసం వేదికగా భావించారు. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు.

### రైతు హక్కుల కోసం నిరంతర పోరాటం

రైతు పట్ల ఆయనకున్న అనుబంధం అంతులేనిది. రైతు హక్కుల కోసం న్యాయస్థానాల వరకు వెళ్లి పోరాడిన వ్యక్తి ఆయన. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే రైతు బలపడాలనేది ఆయన సిద్ధాంతం. పేద కూలీలకు, శ్రామికులకు, గిరిజనులకు జీవితాంతం అండగా నిలిచిన నాయకుడు. స్వాతంత్ర్యం వచ్చాక పేదల సంక్షేమమే లక్ష్యంగా లచ్చన్న కృషి చేశారు. రైతులు, కూలీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు వీరందరికీ న్యాయం చేయడమే ఆయన జీవిత ధ్యేయం. పదవుల కోసం ఆయన పోరాడలేదు, ప్రజల కోసం పోరాడారు. అసెంబ్లీకి, పార్లమెంటుకు ఎన్ని సార్లు ఎన్నికైనప్పటికీ, ఆయన గళమెత్తింది ఎప్పుడూ బలహీన వర్గాల కోసం మాత్రమే. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దృఢ సంకల్పంతో ఆయన చేసిన పోరాటానికి 'సర్దార్' బిరుదు లభించింది. జెంటిల్మెన్ అగ్రిమెంట్ సమయంలో తెలంగాణ ప్రాంతానికి హామీలు ఇవ్వడంలో ఆయన చూపిన కట్టుబాటు ఆయన దూరదృష్టిని తెలియజేస్తుంది. పదవులు కోల్పోయే పరిస్థితి వచ్చినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఇది నిజమైన నాయకత్వానికి నిదర్శనం. ఆయన జీవితం ఒక ప్రజాసేవా గాథ. తోటపల్లి జలాశయానికి ఆయన పేరు పెట్టడం చిన్న విషయం కాదు, ఆయన చేసిన కృషి ఎంత గొప్పదో రాష్ట్రం గుర్తించిందనేందుకు నిదర్శనంగా మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### ఎన్జీ రంగా శిష్యుడిగా..

ప్రజాస్వామ్యానికి ప్రజలే కేంద్రబిందువు అని ఆయన గట్టిగా నమ్మారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా, ఆయన జీవితం అంతా ప్రజల కోసం అంకితమయింది. సుదీర్ఘ కాలం శాసనసభ్యులుగా పనిచేసి ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేశారు. 1978లోనే చట్టసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారని, పిఏసి ఛైర్మన్‌గా, మంత్రిగా, ప్రజా నాయకుడిగా విశేష సేవలను అందించారని తెలిపారు. ఆయన తరం నాయకులు ఎన్ని కష్టాలు పడినా ప్రజల కోసం వెనక్కి తగ్గలేదు. అందుకే ఆయన పేరు రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఎన్జీ రంగా కోసం పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేసి అదే స్థానంలో ఎన్జీ రంగాను గెలిపించుకొని గురుభక్తిని చాటుకున్నారని కొనియాడారు. ఆయన త్యాగస్ఫూర్తి, సేవాసంకల్పం, ప్రజానుకూల ఆలోచనలు మనందరికీ ఎప్పటికీ ఆచరణీయం. జీవితాంతం దేశానికి అంకితభావంతో సేవ చేశారని, యువతకు ప్రేరణగా నిలిచారని దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కూడా ప్రశంసించారని గుర్తు చేశారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడయ్యారని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

### బీసీల అభివృద్ధికి కట్టుబడిన టీడీపీ

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ వస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, వారిని రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బలోపేతం చేసే దిశగా కట్టుబడి ఉంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు తొలిసారిగా బీసీలకు గౌరవప్రద స్థానాలు కల్పించి, వారికి రాజకీయ శక్తి ఇచ్చారు. ఆ మార్గాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు మరింత బలపరుస్తూ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు, వృత్తుల వారీగా అభివృద్ధి పథకాలు, విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి రంగంలోనూ బీసీలకు సమాన అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం. బీసీల పురోగతి లేకుండా సమాజ పురోగతి అసాధ్యం. బీసీల అభివృద్ధి కోసం తెలుగుదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది అని పార్టీ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పలాస, విజయవాడ సెంట్రల్, పెడన ఎమ్మెల్యేలు గౌతు శిరీష, బోండా ఉమా మహేశ్వరరావు, కాగిత కృష్ణ ప్రసాద్, బీసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడు రోజులు వర్షాలు

అమరావతి (చైతన్యరథం): భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం దక్షిణ ఛత్తీస్‌గఢ్,దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. అలాగే సోమవారం నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు,హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. రానున్న మూడు రోజులకు వాతావరణం సూచనలు వివరించారు.

ఆదివారం అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.



సోమవారం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ,కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ,కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,ఏలూరు, కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

శనివారం సాయంత్రం 6 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 30.2మిమీ, మన్యం జిల్లా జియ్యమ్మవలసలో 27. 2మిమీ, కర్నూలు జిల్లా పందికోనలో 27మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న జీవితం అందరికీ ఆదర్శం

- బీసీలకు అండగా కూటమి ప్రభుత్వం
- గీత కార్మికులకు ఉపాధి పెంచేలా నూతన ఉత్పత్తుల రూపకల్పన
- ఆదరణ 3.0 పథకం ద్వారా మోపెడ్లు అందజేత
- రంపచోడవరం హార్టీకల్చర్ పరిశోధనా కేంద్రంలో తాటి ఉత్పత్తుల తయారీ
- జయంతి ఉత్సవాల్లో బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత



విజయవాడ (చైతన్యరథం): బడుగు, బలహీన వర్గాల కోసం డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న తన జీవితాంతం పాడుపడ్డారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు. స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ గౌతు లచ్చన్న 116వ రాష్ట్ర స్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు అందరూ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బడుగు వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. గౌతు లచ్చన్న పోరాట యోధుడే కాదు గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేశారని, హరిజన, గిరిజన రక్షణ యాత్రలు నిర్వహించారన్నారు. గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగా నిర్వహించేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. త్వరలోనే ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించనున్నామని, ఈ పథకం ద్వారా గీత కార్మికులకు మోపెడ్ ద్విచక్ర వాహనాలు అందజేయబోతున్నామన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో బీసీ సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే బీసీలంతా ముఖ్యమంత్రికి అండగా నిలబడాలన్నారు. గీతకార్మికులు తాటి చెట్లు ఎక్కడానికి అధునాతన పరికరాలు అందజేయనున్నామన్నారు. రంపచోడవరంలో హార్టీకల్చర్ పరిశోధనా కేంద్రంలో నూతన తాటి ఉత్పత్తులు తయారుచేసి, గీత కార్మికులకు ఉపాధి, ఆర్థిక వృద్ధి మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

### బీసీలకు అండగా ప్రభుత్వం: మంత్రి అనగాని

రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే ఈ కార్యక్రమం అన్నారు. బిరుదులు అందరికీ ఇస్తారు.. కొందరు మాత్రమే స్వతహాగా సాధిస్తారన్నారు. లచ్చన్నకు అలా వచ్చిందే సర్దార్ అనే బిరుదు అన్నారు. వెనుకబడిన వర్గాల కోసం, అంటరానితనం పై పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న అని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు ఏవిధంగా అండగా ఉంటున్నదో ప్రజలు చూడాలన్నారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం కేటాయించడం అభినంధనీయమన్నారు. బీసీ వర్గాల పై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని, వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.

### చిరస్మరణీయుడు: పల్లా

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల కోసం, సమాజం కోసం పాటుపడిన వ్యక్తులను ప్రజలు ఎల్లప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. అలా గుర్తుండిపోయే నాయకులు గౌతు లచ్చన్న అని, ఆయన ఆశయాలను ఇకముందూ కొనసాగిస్తామన్నారు. లచ్చన్న మార్గంలోనే అణగారిన వర్గాల అభ్యున్నతికి టీడీపీ తొలినుండీ కృషి చేస్తోందన్నారు.

పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ఆచార్య ఎన్.జీ. రంగాను పార్లమెంటు సభ్యునిగా శ్రీకాకుళంలో నిలబెట్టి గెలిపించిన వ్యక్తి లచ్చన్న అని తెలిపారు. గౌతు లచ్చన్న అడుగుజాడల్లో నడుస్తూ ముందు తరాలకు ఆయన స్ఫూర్తి అందిస్తామన్నారు.

ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ బీసీలకు రాజకీయ గుర్తింపు కావాలని కోరుకున్న వ్యక్తి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్నఅన్నారు. స్వాతంత్రోద్యమ కాలంలో జాతిపిత మహాత్మా గాంధీజీ ఇచ్చిన స్ఫూర్తితో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన జీవితం ఎంతోమంది మాలాంటి వారికి స్ఫూర్తిదాయకమన్నారు..

గౌతు లచ్చన్న మనవరాలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ప్రజా పోరాటాలు చేసిన నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. చిన్నప్పుడు తాను తాత దగ్గర పెరగడం వల్ల.. ఆయన ఆశయాలు, ఆలోచనలు తనపై ప్రభావం చూపిస్తున్నాయన్నారు. విలువలతో, నిజాయితీతో పని చేసిన గొప్ప నాయకుడు గౌతు లచ్చన్న అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గౌతు లచ్చన్నను గౌరవించకపోగా మా కుటుంబాన్ని రకరకాలుగా ఇబ్బందులు పెట్టారన్నారు. గౌతు కుటుంబానికి రాజకీయ వారసురాలుగా తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తాత, తండ్రి నేర్పిన విలువలతోనే రాజకీయం చేస్తానన్నారు.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్, పితాని సత్యన్నారాయణ, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, వర్ల కుమార్ రాజా, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి సహా పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, అధిక సంఖ్యలో గీత కార్మికులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం చారిత్రాత్మకం

- మహిళలు చిరస్థాయిగా గుర్తించుకుంటారు
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు
- మహిళా సాధికారతకు కృషి అభినందనీయం
- వైసీపీ విమర్శలు దిగుజారుడుతనానికి నిదర్శనం
- ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత

మంగళగిరి(చైతన్యరథం): ఆడబిడ్డలు, అక్కా చెల్లెమ్మలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధంతామే టీడీపీ విధానం..నాడు ఎన్టీఆర్ మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు..నేడు చంద్రబాబు మహిళా సాధికారతకు కృషిచేస్తున్నారని మాజీ మంత్రి, ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత ప్రశంసించారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయం లో ఆమె మీడియా సమావే శంలో మాట్లాడారు. చంద్రబాబు డ్వాక్రా అనే విత్తనం వేసి నేడు కోటి మంది మహిళలు వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచేలా ప్రోత్సహించారు. మహిళా సాధికారతకు ఎన లేని కృషి చేశారు. యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుంచి వచ్చిన నా తెలుగు కుటుంబం తీర్మానాల్లోని విధానం ద్వారానే స్త్రీ శక్తి పథకం రూపొందిందని గుర్తుచేశారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టారు. మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉచిత బస్సు పథకాన్ని కానుకగా ఇచ్చినందు కు రాష్ట్ర మహిళల తరపున చంద్రబాబు, ఏపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు ఇచ్చిన కాను క స్త్రీ శక్తి పథకం ఒక చారిత్రాత్మకమైన గిఫ్ట్. రాఖీ పండుగను అక్కా చెల్లెలు ఎలా గుర్తుపెట్టుకుంటారో నేడు స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారు. ఎంతో మంచి పథకాన్ని రాష్ట్ర ప్రజలంతా స్వాగతిస్తున్నారు.

### వైఎస్ భారతి ప్రయాణించవచ్చు

ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇంత మంచి పథకంపై కూడా వైసీపీ వాళ్లు విమర్శలు చేయడం వాళ్ల దిగజారుడు తననానికి నిదర్శనం. వైఎస్ భారతి కూడా ఈ ఉచిత బస్సులో ప్రయాణం చేయొచ్చు. ఫ్రీ టికెట్ ద్వారా పులివెందుల నుంచి అమరావతికి రావచ్చు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు ప్రజలకు నరకం చూపిం చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దగా చేశారని ధ్వజమెత్తారు.

### ప్రభుత్వానికి ఏటా రూ.1,942 కోట్ల భారం

ఏడాదిలో చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా అమ లు చేశాం. స్త్రీ శక్తి పథకం మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంది. ఈ పథకం ద్వారా కుటుంబ బంధాలు కూడా బలపడతా యి. ఆర్థిక ఇబ్బందుల వల్ల శుభకార్యాలకు వెళ్లాలన్న మహిళలు ఆలోచిస్తారు. అలాంటి దిగులు లేకుండా చంద్రబాబు



ఉచిత బస్సు పథకం తీసుకొచ్చారు. సామాజిక కార్యక్రమాల్లో కూడా మహిళలు అధికంగా పాల్గొంటారు. మొత్తం 100 శాతం ఉన్న ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ప్రయాణం సాగించవచ్చు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అను మతించాం. ఇందుకోసం ప్రభుత్వంపై ప్రతినెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల భారం పడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలి కలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయబోతున్నారు. 'స్త్రీ శక్తి' అమలు తర్వాత మహిళల ప్రయాణం సంఖ్య 40 శాతం నుంచి అనూహ్యంగా 67 శాతానికి పెరుగుతుంది. ఆర్టీసీపై ఏటా రూ. 288 కోట్ల రాబడి తగ్గుతుంది. అదనంగా నిర్వహణ ఖర్చులు రూ. 201 కోట్ల వరకూ పెరిగే అవకాశం ఉంది. మహిళా ప్రయాణి కుల భద్రత దృష్ట్యా అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయా లని, మహిళా కండక్టర్లకు శరీరానికి ధరించే (బాడీ వోర్న్) కెమెరాలు సమకూర్చాలని ప్రభుత్వం ఆదేశించింది. కొన్ని రూట్లు.. ఏపీ పరిధిలో మొదలై పొరుగు రాష్ట్రంలో కొన్ని గ్రామాల మీదుగా ప్రయాణించి మళ్లీ ఏపీలోని గమ్యస్థానానికి చేరుతుంటాయి. రాయలసీమ జిల్లాల్లో ఇటువంటి రూట్లు (ఎన్వ్ రూట్లు) ఉన్నాయి. అటువంటి రూట్లలో అయిదు రకాల బస్సుల్లో మహిళలు ఉచితం గా ప్రయాణించవచ్చని తెలిపారు.

### ఏటా 2.5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలు

ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలుచేస్తోంది. స్త్రీ నిధి రుణాలను రూ.3.50లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచారు. వడ్డీ రాయితీని రూ.3 లక్షల నుంచి రూ.10లక్షల వరకు పెంచారు. మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిద్దడమే లక్ష్యంగా ఎంఎస్ఎంఈ పార్కులను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.గతంలో ఎన్నడులేని విధంగా అంగన్ వాడీ కార్యకర్తలకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు అందజేస్తోంది.గ్రామైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రూ.3లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు అందజేస్తోంది. అందులో రూ.10లక్షల వరకు వడ్డీ రాయితీకల్పిస్తుంది. బాలికా విద్యకు అత్యధిక నిధులు కేటాయించి ప్రాధాన్యత ఇస్తుంది. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం. ఎస్సీ మహిళలకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణం తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఒక్కో మహిళా సంఘానికి గరిష్ఠంగా రూ.10 లక్షల నుంచి 25 లక్షల వరకు రుణాల మంజూరుచేశాం. తద్వారా రాష్ట్రంలో కుటీర,చిన్నతరహా పరిశ్రమలను మహిళలు ఏర్పాటుచేసుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి 2.5లక్షల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# దేశ ద్రోహి జగన్‌రెడ్డి



- ప్రజలన్నా, దేశమన్నా గౌరవం లేదు
- అందుకే స్వాతంత్ర్య వేడుకలకు దూరం
- పులివెందులలో ఆయనను ఛీకొట్టారు
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

మంగళగిరి(చైతన్యరథం): స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనకపోవడం జగన్ అహంకారాన్ని తెలియజేస్తోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతిఒక్కరూ జెండా పండుగ చేసుకుంటా రు. ఎంతటి పనుల్లో వేడుకల్లో పాల్గొని దేశభక్తి చాటుకుంటారు. జగన్‌రెడ్డి మాత్రం జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా భార తీయులను అవమానపరిచారు..ఆయనకు ప్రజలంటే ఏ మాత్రం గౌరవం లేదు.. దేశంపై భక్తి భావాలు లేవు..స్వార్థం, కుట్రలు, కుతంత్రాలు, విధ్వంసకాండ మాత్రమే కావాలి. భారతదేశాన్ని పాకిస్తాన్‌లా చూసే వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ విధంగా విధ్వంసం సృష్టించాలా అని ఆలోచిస్తుంటాడు. శాశ్వతం గా సీఎంగా ఉండాలంటే ఏం చేయాలన్నదే ఆయన ఆలోచన. ఎప్పుడూ ప్రజలను ఇబ్బంది పెడుతుండాలనేదే ఆయన ఉద్దేశం. జగన్‌కు జెండా వందనం చేయడానికి పది నిమిషాల సమయం దొరకలేదా? అని ప్రజలు విమర్శిస్తున్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో స్వేచ్ఛగా పాల్గొన్నామని, తమకు స్వేచ్ఛ వచ్చిందని అక్క డి ప్రజలు స్వచ్ఛందంగా చెబుతున్నారు. చంద్రబాబును అవమాన పరచాలన్న కోసం ప్రజల్లో ఉంది. అందుకే జగన్‌రెడ్డికి తగిన శాస్తి చేశారు. డిపాజిట్ కూడా రాకుండా చేశారు. నిస్వార్థంగా పని చేస్తున్న పోలీసు యంత్రాంగాన్ని ఇబ్బంది కలిగించారు. ప్రజల్ని మభ్యపెట్టడమే జగన్ పని. జగన్ మానసిక స్థితి సరిగా లేదు. ఏదైనా మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లి చూపించుకోవాలని హితవుపలికారు.

## చంద్రబాబు సారథ్యంలో ప్రగతిపథం

చంద్రబాబు చేస్తున్న మంచి పనులను చూసి ప్రజలు ఆశీర్వ దిస్తున్నారు. సూపర్‌సిక్స్ హామీలు అమలవుతున్నాయి. ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంపై చాలా ఆనందంగా ఉన్నారు. ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, ఇతర మంత్రులను కలిశాం. దేశ విదేశాల్లో ఉన్నవారు కూడా కూటమి ప్రభుత్వంపై విశ్వాసం ప్రదర్శిస్తున్నారు. పారిశ్రామికవేత్తలను రావద్దంటూ వైసీపీ నాయ కులు అడ్డుపడుతున్నారు. ఇలా కుట్రలు, కుతంత్రాలకు తెరలే పారు. ఈ రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యో గాలు వస్తాయి. పెట్టుబడులు వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందు తుంది. రాష్ట్రంపై కుట్రలు చేస్తున్న జగన్‌లో పశ్చాత్తాపం, జ్ఞానోద యం కలిగించాలని వేడుకున్నారు.

## జగన్ జాతీయ జెండాను అవమానించారు

- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర



పొన్నూరు(చైతన్యరథం): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేయకుండా అవమానించారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. ఆగస్టు 15న జెండా ఎగురవేయని మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడిగా ఆయన నిలిచిపోయారు. జెండా ఎగురవేయకపోవడం దేశాన్ని, స్వాతం త్యం కోసం పోరాడిన వారిని, జాతీయ జెండాను అవమానిం చడమే. పులివెందుల ఓటమి తెచ్చిన తీవ్ర ఫ్రస్టేషన్ అందుకు కారణం కావచ్చు. బయటకు వచ్చి జాతీయ జెండా ఆవిష్కరిం చలేని స్థితిలో జగన్ ఉండడం అతని మానసిక స్థితికి అద్దంపడు తుందన్నారు. రిక్షా కార్మికులు, ఆటో డ్రైవర్లు వంటి కష్టజీవులు కూడా కూడళ్లలో జాతీయ పండుగ జరుపుకుని దేశభక్తిని చాటు కుంటారు. కానీ ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ జాతీయ జెండా ఆవిష్కరణకు రాకపోవడం విచారకరమని పేర్కొన్నారు.

# చేనేత రంగానికి పూర్వ వైభవం

- నేత కార్మికులకు అండగా ప్రభుత్వం
- సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా
- సమీక్షలో మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చి, వారి బతుకుల్లో నూతన వెలుగులు తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కే గంగవరం మండలంలోని అద్దంపల్లి గ్రామంలో చేనేత, జౌళి శాఖ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులతోనూ, చేనేత సంఘాల కార్మికులతోనూ మంత్రి సుభాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట చేనేత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసిన చేనేత రంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జవసత్వాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. చేతి మగ్గానికి 200, మరమగ్గానికి 500 యూనిట్ల వరకు విద్యుత్ రాయితీని ప్రకటించడంతో నేతన్నలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత సంఘాల నాయకులు పలు సమస్యలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. త్రిఫ్ట్ రుణాలు మంజూరు చేస్తూ ఆప్కో ద్వారా విక్రయాలు పునరు ద్ధరించేలా చర్యలు చేపట్టడంతో పాటు, ఆప్కోలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు నేతన్న నేస్తం కింద రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని వెంటనే ఇచ్చేలా కృషి చేయాలన్నారు. దీనిపై మంత్రి సుభాష్ స్పందిస్తూ చేనేత కార్మికులు కూటమి ప్రభుత్వానికి వెన్నెముకగా నిలిచారని, వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారన్నారు. అలాగే 50 ఏళ్ల వయసు పైబడిన నేతన్నలకు రూ. 4 వేల పింఛన్ ఇస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై సబ్సిడీ, క్లస్టర్ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి, చేనేత శాలల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. చేనేత కార్మికుల్లో నైపుణ్యం వెలికి తీసే ఉద్దేశంతో నూతన డిజైన్లకు దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానిస్తోందన్నారు. ఒక జిల్లా -ఒకే ఉత్పత్తి పథకానికి సంబంధించి కేంద్రం నుండి 26 అవార్డులు ప్రకటించగా మన రాష్ట్రానికి 9 అవార్డులు దక్కాయని, వాటిలో 4 అవార్డులు చేనేత రంగానికి సంబంధించి రావడం గర్వకారణమన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటాయించామన్నారు. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. దేశ సామాజిక, ఆర్థిక సుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇచ్చిందని, వారి కష్టసుఖాల్లో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నేతన్న కళ్లల్లో సంతోషం కనిపించాలంటే అయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలన్నారు. తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం, కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా డిజైన్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా చేసుకొని మార్కెట్లో డిమాండ్ ఉన్న చేనేత వస్త్రాల తయారీపై దృష్టి పెట్టి జీవనోపాధులను మెరుగు పరుచుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సకాలంలో ఇస్తూ అన్ని విధాలుగా అండగా భరోసాగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో ప్రవీణ్ కుమార్, చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారి పెద్దిరాజు, అభివృద్ధి అధికారి కె.గంగరాజు, సహాయ అభివృద్ధి అధికారి ఏ వెంకటేశ్వరరావు, డిసిసిబి బ్యాంక్ ద్రాక్షారామ బ్రాంచ్ మేనేజర్ మాణిక్యాంబ దేవి, నోడల్ అధికారులు, అద్దంపల్లి, శివల, హసనాబాద్, ఆదివారపు పేట సొసైటీలకు చెందిన చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఆక్రమించారు

- వారసత్వంగా వచ్చిన ఇంటిని కబ్జా చేశారు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల అర్జీలు
- వినతులు స్వీకరించిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, వడ్డేర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు

అమరావతి (చైతన్యరథం): దశాబ్దాలుగా తమ కుటుంబ వినియోగంలో ఉన్న భూమిని కొందరు ఆక్రమించుకునివారి పేర్లతో ఆన్‌లైన్‌లో ఎక్కించుకు న్నారని ప్రకాశంజిల్లా కొనకనమిట్ల మండలం నాగ రాజు కుంట గ్రామానికి చెందిన పి.కొండారెడ్డి టీడీపీ కేంద్రకార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు ఫిర్యాదు చేశారు. 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన గ్రామ సర్వే నంబర్లు 132/3లో 1 ఎకరం 26.60 సెంట్లు, 245/5లో 1ఎకరం 38.40సెంట్లు వ్యవసాయ భూమి అలాగే సర్వే నంబరు 91/1లో 36 సెంట్ల స్థలాన్ని తమ కుటుంబం దశాబ్దాలుగా వినియోగించుకుంటోందన్నారు. అయితే ఇటీవల కొందరు తమ బంధువులు అక్రమంగా ఈ భూములను ఆక్రమించి, వారి పేర్లతో ఆన్‌లైన్ రికార్డుల్లో ఎక్కించుకున్నారని ఈ విషయంపై ప్రశ్నించగా, ఈ ఏడాది జనవరి 16న తనపై, తన భార్యపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దయఉంచి తమ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, ఏపీ వడ్డేర వేల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. పలు సమస్యలపై తరలివచ్చిన ప్రజల నుంచి నేతలు అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

పల్నాడు జిల్లా నెకరికల్లు మండలం ముండ్లపల్లి గ్రామానికి చెందిన చిలక వెంకటేష్ విజ్ఞప్తి చేస్తూ.. తాను బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నానన్నారు వైద్యులు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ తప్ప వేరే మార్గం లేదని, దాని ఖర్చు సుమారు 25 లక్షల నుంచి 30 లక్షల రూపాయలు అవుతుందని తెలిపారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా కొంతవరకు సహాయం లభించినప్పటికీ, ఆసుపత్రి వారు ఇంకా 15 లక్షల రూపాయలు అవసరమంటున్నారన్నారు. ఎన్ని ఆసుపత్రులను సంప్రదించినా పెద్ద మొత్తంలో డబ్బు కావాలని చెబుతున్నారన్నారు. కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్న వెనుకబడిన తన కుటుంబానికి ఆర్థికంగా ఎలాంటి తోడ్పాటు లేదని, వైద్య ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వైద్య ఖర్చుల నిమిత్తం సాయం చేయాలని అభ్యర్థించారు.

బాపట్ల జిల్లా అద్దంకి మండలం కలవకూరు గ్రామానికి చెందిన కుక్కుమళ్ల జయరావు విజ్ఞప్తి చేస్తూ.. తన గ్రామంలో సర్వే నంబర్ 498లో తన తండ్రి దేవసహాయం సుమారుగా 5 సెంట్లు తనకు రాసి ఇచ్చారని తెలిపారు. నెంబర్ 6-478 గల ఇంటిని 18-04-2009న రాసి ఇవ్వగా తను ఆ ఇంటిలో నివసిస్తూ ఇంటి పన్ను కూడా 2013-2014 నుండి చెల్లిస్తున్నానన్నారు. కానీ తన చెల్లెలు ఉసురుపాటి రాణి, ఆమె భర్త కోటేశ్వరరావు, వారి కుమారుడు సురేష్ దొంగ పత్రాలు సృష్టించి ఇంటిపై హక్కు చూపుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులను ఆశ్రయించినా పరిష్కారం కాలేదన్నారు. తన వద్ద ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్లను పరిశీలించి.. వారిపై చర్యలు తీసుకొని తమ ఇంటిని తనకు ఇప్పించాలని కోరారు.

# మహనీయుల త్యాగాలు, మాతృభాష, మాతృభూమిని మరువద్దు

- దేశ, రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎన్డీయే ప్రభుత్వం
- అమెరికా రాజధానిలో ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




అమెరికా (చైతన్యరథం): అమెరికా రాజధాని ప్రాంతంలో తానా పాఠశాల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని భాను మాగులూరి సమన్వయపరిచారు. భారతదేశ జాతీయ జెండాను, అమెరికా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్, మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుల పోరాటాలు, త్యాగాలను నిరంతరం గుర్తుచేసుకోవాలన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే పునాదులపై మన రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల్లో ముందు వరుసలో భారత్, తర్వాత అమెరికా నిలుస్తోందన్నారు. తెలుగు భాషకు, తెలుగుజాతికి తానా పాఠశాల చేస్తున్న సేవలను కొనియాడారు. భాషే బంధానికి మూలం, సాంస్కృతికి వారసత్వ సంపదని అన్నారు. మాతృభాషను మరిచిన ఏ జాతి మనుగడ సాగించలేదన్నారు. అనంతరం కూన రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు. స్వీట్లు పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యాష్ బొద్దులూరి, రామ్ చౌదరి ఉప్పుటూరి, శ్రావ్య చామంతి, బోనాల రామకృష్ణ, రమేష్ అవిరినేని, గోన మోహనరావు మేకల సంతోష్ రెడ్డి, బండి సత్యబాబు, నంబూరి చంద్రనాథ్, వనమా లక్ష్మీనారాయణ, చల్లా సుబ్బారావు, వనమా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణుని దివ్య ఆశీస్సులు జనులందరిపై ఉండాలి

### •మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



మైలవరం (చైతన్యరథం): పట్టణంలో శ్రీకృష్ణాష్టమి పర్వదినం వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికి సౌభాగ్యం, ఆనందం, ఆరోగ్యం, విజయాలు కలగాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి ధైర్యం, అనిశ్చితిలో ఉన్నవారికి దిశ, భయాల్లో ఉన్నవారికి బలం ఇచ్చే పేరు శ్రీకృష్ణుడిదన్నారు. పరస్పర ప్రేమ, సామరస్యం, సమాజ అభివృద్ధి, శాంతియుత సహజీవనం అనేవి శ్రీకృష్ణతత్త్వంలోని నిక్షిప్తమైన సందేశాలన్నారు. శ్రీ కృష్ణుని దివ్య ఆశీస్సులు జనులందరిపై ఉండాలని, అందరికీ శుభాలు కలగాలని కోరారు. భక్తులతో పాటు ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో స్వల్పంగా జారిన ఎగువ కాఫర్ డ్యాం



పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం ఎడమ వైపు ఎగువన కొద్దిగా జారింది. 10 అడుగుల వెడల్పు, 7 నుంచి 8 అడుగుల లోతున జారింది. శుక్రవారం ఉదయం దీన్ని గుర్తించిన అధికారులు వెంటనే స్పందించారు. యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని పటిష్ఠపరిచే పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం 28 మీటర్ల వద్ద ఉంది. పైగా ఎగువనే జారడం తప్ప దిగువ నుంచి ఎలాంటి సమస్య లేదని.. దిగువన ఇప్పటికే బట్రస్ డ్యాం నిర్మాణం పూర్తి చేసినందువల్ల ఎగువ కాఫర్ డ్యాం కట్టడానికి వచ్చిన సమస్య ఏమీ లేదని జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తెలిపారు. ఆయనతో పాటు పోలవరం ఎస్ఈ రామచంద్రరావు ఆ ప్రాంతాన్ని సందర్శించి, జారినంత మేర పటిష్ఠపరిచే పనులు చేయించారు.

# సముద్ర గర్భంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖలో స్కూబా డ్రైవర్లు దేశభక్తిని వినూత్నంగా చాటుకున్నారు. మువ్వన్నెల జెండాను సముద్ర గర్భంలో ఆవిష్కరించారు. 79 ఏళ్ల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా.. 50 అడుగుల లోతు సముద్ర గర్భంలో జాతీయ జెండా నీటిలో రెపరెపలాడింది. మాజీ నేవీ సబ్ మెరైనర్, స్కూబా ఇన్స్ట్రక్టర్ బలరాం నాయుడు నేతృత్వంలో 8 మంది సభ్యుల బృందం ఈ ఘనతను సాధించారు. దాదాపు అరగంట పాటు జాతీయ జెండాతో విహరించి సెల్యూట్ చేశారు. అదికూడా జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో ఇటీవల గుర్తించిన పగడపు దిబ్బల ప్రదేశంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఋషికొండ తీరానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో.. వెళ్లి సముద్రంలో డైవ్ చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేళ దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ విడుదల నుంచి సముద్రాన్ని కాపాడాలంటూ పిలుపునిచ్చారు. దాదాపు అరగంట పాటు సముద్రంలోనే జాతీయ జెండాతో ఉన్నారు. ఈ మొత్తం కార్యక్రమానికి దాదాపు రెండు గంటల సమయం పట్టిందని.. సముద్రంలో అరగంట పాటు జాతీయ జెండా ప్రదర్శించామని బలరామ్ నాయుడు టీవీ9కి వివరించారు. జాతీయ జెండాను తీసుకెళ్లడం సముద్రంలో 50 అడుగుల లోతులో ఆవిష్కరించడంతో పాటు.. అక్కడ వరకు స్కూబా డైవింగ్ కిట్లతో వెళ్లి.. ఈ అద్భుత ఘట్టాన్ని కెమెరాలో షూట్ చేయడం మరో విశేషం..

# వేర్వేరు ఘటనల్లో 20 కేజీల గంజాయి స్వాధీనం

పలాస (చైతన్యరథం): వేర్వేరు రెండు ఘటనల్లో 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన ఐదుగురుని అరెస్టు చేసినట్టు కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం మోహన్‌బ్లాక్ రాయ్‌జుకా గ్రామానికి చెందిన అనిసెంట్ నాయక్, బురుంగసాహి గ్రామానికి చెందిన మోహిత్ బిరా, మోహనబ్లాక్‌కు చెందిన రబిత్ బిర్లా స్నేహితులు. వీరు కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్యామ్యూల్‌తో కలిసి గంజాయి వ్యాపారాన్ని ప్రారంభించారు. కిలోకు రూ.8 వేలు చొప్పున ఒడిశావాసులు ఇస్తుండడంతో దీన్నే వ్యాపారంగా చేసుకున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి పలాస రైల్వేస్టేషన్ వద్ద పది కిలోల గంజాయితో రైలు ఎక్కేందుకు సిద్ధం కావడంతో కాశీబుగ్గ ఎస్ఐ నర్సింహమూర్తి తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా వారు పట్టుబడ్డారు. వీరి నుంచి పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి స్వాధీనం చేసుకుని వీరిని అరెస్టు చేశారు. ఈ రెండు ఘటనలపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

# రుతుపవనాల ద్రోణి... ఉత్తర, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు



విశాఖపట్నం (చైతన్యరథం): వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. భారత వాతావరణ శాఖ సూచన మేరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని చెప్పింది. అల్పపీడన ప్రభావంతో రానున్న మూడ్రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. ఇక రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ. ఈ నేపథ్యంలో మంగళవారం వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు సూచించింది. మరోవైపు ఈదురు గాలులతోపాటు భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలను హెచ్చరించింది. అదే విధంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇక అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# ఏకగ్రీవంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక




విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. తాడేపల్లిలోని విజయవాడ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవి ఎన్నిక సాంకేతిక కారణాలతో వాయిదా పడగా.. 34 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మూడేళ్ల కాలపరిమితితో ఏపీలో క్రికెట్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయనుంది. భవిష్యత్తులో చేపట్టే పనులు, స్టేడియాల నిర్మాణం, టోర్నమెంట్ల నిర్వహణపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఎన్నికకు మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని మాట్లాడుతూ.. తమపై కార్యవర్గం ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని చెప్పారు. రాబోయే మూడేళ్లలో ఏసీఏ ద్వారా క్రికెట్ అభివృద్ధికి, స్టేడియాల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీకి చెందిన క్రికెట్ క్రీడాకారులు అంతర్జాతీయ మ్యాచుల్లో, ఐపీఎల్లో ఆడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అందుకు కావాల్సిన సపోర్టింగ్ స్టాఫ్, కోచ్లను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నం స్టేడియంలో జరుగుతున్న ఏపీఎల్ సీజన్-4 విజయవంతంగా జరుగుతుందన్నారు. ఏసీఏ ప్రతిష్ఠ మరింతగా పెంచే విధంగా కృషి చేసామని కేశినేని చిన్ని హామీ ఇచ్చారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# మాట తప్పని, మడమ తిప్పని ఏకైక నాయకుడు చంద్రబాబు

- ●పెన్షన్ల పెంపు మొదలుకుని అన్ని పథకాలు అమలు
- ●మహిళలను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం
- ●ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకంలో గోరంట్ల




రాజమహేంద్రవరం (చైతన్యరథం): మాటతప్పని మడమ తిప్పని ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని టిడిపి సీనియర్ నేత, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసినందుకు కృతజ్ఞతగా రాష్ట్ర టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి అలాగే నియోజకవర్గ మహిళల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని కోటిపల్లి బస్టాండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గోరంట్ల మాట్లాడుతూ ఉచిత బస్సు పథకంతో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మహిళలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇచ్చారని, అలాగే చంద్రబాబు డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు చర్యలు తీసుకున్నారని, ఉచిత గ్యాస్ పథకం అమలు చేసారని, ఇపుడు ఉచిత బస్సు పథకం తెచ్చారని ఆయన వివరించారు.

ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినపుడు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారని, అలాంటి వారికీ తగిన రీతిలో సమాధానం చెబుతూ అన్ని పథకాలు చంద్రబాబు అమలు చేస్తున్నారని గోరంట్ల అన్నారు. దేనికైనా మనసు ఉంటె మార్గం ఉంటుందన్నారు. జగన్ మోహన్ రెడ్డి తల్లిని, చెల్లిని సైతం గౌరవించలేదని ఆయన గుర్తుచేసారు. అందుకే ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ రూ 4000లు చేసిన ఘనత చంద్రబాబుదేనని ఆయన అన్నారు. మూడువేల పెన్షన్ చేయడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టిందని ఆయన ఎద్దేవా చేసారు. 24రకాల పెన్షనలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రధాని మోదీ సహకారంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందని గోరంట్ల అన్నారు.

మరోపక్క పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరణ అయిందని గోరంట్ల అన్నారు. ఫీజు రీ ఇంబర్స్ మెంట్ కూడా త్వరలో అమలు అవుతుందని ఆయన చెప్పారు. సాధ్యం కాదని విమర్శలు గుప్పించినవారికి సరైన సమాధానం చెప్పే రీతిలో అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఏమీ ఉండదని ఆయన అన్నారు. ఈ విషయంలో రెచ్చగొట్టేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని గోరంట్ల సూచించారు. కూటమి ప్రభుత్వం మరో 20, 30ఏళ్ళు కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

మహిళలందరూ ఉచిత బస్సు ఎక్కగా, టిడిపి వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్ కొద్దిసేపు స్టీరింగ్ పట్టారు. గోరంట్ల బస్సులో కండక్టర్గా టికెట్లు అందిస్తూ మహిళలతో ఉచిత బస్సు పథకం గురించి స్పందన తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, నిమ్మలపూడి గోవింద్, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, గంగిన హనుమంతరావు, కురుకురి కిషోర్, నున్న కృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, డైరెక్టర్ మద్దా మణి, పిల్ల తనుజ, గంగిన జాహ్నవి, దండమూడి ప్రమీల, పొన్నల లక్ష్మి సంతోషి, షేక్ అమీనా బేగం, మండ బిందు, రొంపిచర్ల అంటూని, బూర దుర్గారావు, ఏడాకుల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి చిన్ని, చలమూరు సత్యనారాయణ, కుంచె హనుమంతరావు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

# పంపా పరవళ్లు... అప్రమత్తమైన అధికారులు

అన్నవరం (చైతన్యరథం): అన్నవరం గ్రామంలోని పంపా రిజర్వాయర్‌లో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గత అనుభవనాలు, ఓ వరద గేటు శిధిలావస్థలో ఉండటంతో అధికారులు అప్రమత్తమై పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు శనివారం ఉదయానికి పంపాలో నీటిమట్టం 99.7 అడుగులకు చేరింది. ఇన్ ఫ్లో కూడా 700 క్యూసెక్కులు ఉండటంతో సమాచారాన్ని జిల్లా కలెక్టర్కు అధికారులు అందించారు. కలెక్టర్ ఆదేశాలతో రెండో నంబరు వరద గేటు ద్వారా ఇన్ ఫ్లోకు అనుగుణంగా 500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి ఇన్ ఫ్లో 500 క్యూసెక్కులకు తగ్గిందని ఈఈ శేషగిరిరావు తెలిపారు. అయితే 4వ నంబరు గేటు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. గేట్లు మార్చడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసినా టెండర్ల ప్రక్రియ, ఇతర కారణాలతో వర్షాకాలం ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయలేకపోయారు. 105 అడుగుల సామర్థ్యానికి గానూ 103 అడుగులకు నీరు చేరితే గేట్లు ద్వారా విడుదల చేస్తారు. అయితే గేట్లు పటిష్టంగా లేకపోవడంతో 100-101 అడుగులకు నీటిమట్టం దాటకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

- ● 34 మంది లబ్ధిదారులకు రూ.44.45 లక్షల చెక్కులు అందజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిది అండగా నిలిచి ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు రూ.44,45,104 సీఎం సహాయనిధి చెక్కులను శనివారం సాయంత్రం చీఫ్ విప్ కార్యాలయంలో జీవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో అండగా నిలుస్తుంది అన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హత ప్రామాణికంగా ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సహాయం కోసం సీఎం సహాయ నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన పంటలను పరిశీలించిన పిఠాపురం టీడీపీ నేత వర్మ



పిఠాపురం (చైతన్యరథం) : గొల్లప్రోలు టౌన్ సుద్దగడ్డ కొండకాలువ కింద పొలాలు ముంపుకు గురైన కారణంగా రైతులతో కలిసి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... గొల్లప్రోలు టౌన్ లక్ష్మిపురం, సీతారాంపురం, తాటిపర్తి, వన్నెపూడి గ్రామాల్లో గల పొలాల్లో కురిసిన వర్షాలు వలన వరద నీరు చేరుకుంది. పొలాల్లో చేరిన వరద నీటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశాలు చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సాగునీటి కాలువలో కనీసం ఒక్క తట్ట మట్టి కూడా తీయలేదన్నారు. దీని కారణంగానే నేడు మురుగు నీరు కిందకు వెళ్లకపోవడంతో పొలాలపైకి నీరు వస్తుందనన్నారు. 2018లో సుద్దగడ్డ కొండకాలువ ఆదునీకరణకు సుమారుగా రూ.160కోట్లతో టెండర్ పిలిచి, శంకుస్థాపన చేసి పనులు రమణక్కపేటలో ప్రారంభించారు. పిఠాపురంలోకి వచ్చిన ఫ్లడ్ నీ డైరెక్ట్‌గా సముద్రంలోకి కలపడానికి అందులో కొంత భాగం సుద్దగడ్డ... మురికి కాలువ లేనందున డ్రైన్ బయటకు పోవడం కోసం చంద్రబాబు పిఠాపురం రైతాంగానికి ఏలేరు ఫేస్ 2 ఇవ్వడం జరిగింది. 2014-19 మధ్య కాలంలో వరదలు వచ్చినపుడు స్వయంగా బాబు వచ్చి చూడడంతో, దానిపై ఒక నిర్ణయం తీసుకుని, నిధులు మంజూరు చేయడం జరిగింది. సంవత్సరాలు తరబడి పోరాడి తెచ్చిన దానిని ధ్వంసం చేశారు. ఈ పరిస్టితిని ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు.

# సీఎం సహాయనిధితో భాదితులకు భరోసా

- ●22 లక్షల విలువైన ఎ.ల్.వో.సి చెక్కులు పంపిణీ చేసిన కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది. అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్సలు చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తక్షణం అందిస్తున్న సీఎంఆర్‌ఎఫ్ చేయూతగా నిలుస్తుందని విజయవాడ ఎంపి కేశినేనిశివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.22 లక్షల 31 వేల 761 విలువ గల చెక్కులతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిన లేఖను లబ్ధిదారులకు ఎంపి కేశినేని శివనాథ్ అందజేశారు. 9 మందికి 16 లక్షల 31 వేల 761 రూపాయాల విలువ గల సి.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులు, 5మందికి 6 లక్షల రూపాలయ విలువ గల ఎల్.వో.సి పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులందరితో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా మాట్లాడారు. విజయవాడకి చెందిన షేక్.ఐశ్వర్యకి మంజూరైన రూ.58,734, తిరువూరు నియోజకవర్గం గంపల గూడెం మండలంకు చెందిన వేముల రాణికి మంజూరైన రూ.1,50,000, తిరూవురు పట్టణానికి చెందిన ఎమ్.రామలక్ష్మణరావుకి మంజూరైన రూ.35,000, విజయవాడకి చెందిన జి.ప్రభావతికి మంజూరైన రూ.9లక్షలు, తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలానికి చెందిన వి.సతీష్‌కి మంజూరైన రూ.97,012లు, విస్సన్నపేటకి చెందిన సూరిశెట్టి మాధవరావుకి రూ.40,350లు, విజయవాడకి చెందిన పట్టి లక్ష్మీ ప్రియకి మంజూరైన రూ.4లక్షల 50 వేలు, తిరువూరుకి చెందిన తాడికొండ ఇందుమతికి మంజూరైన రూ.45వేలు, విజయవాడకి చెందిన కె.రామారావుకి మంజూరైన రూ.55 వేలు విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.

# ఉచిత బస్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి




విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురం నందు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి విజయవాడ పశ్చిమ మహిళలు పాలాభిషేకం చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 800 మంది మహిళలకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని... విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావుతో కలిసి పసుపు కుంకుమతో చీరలు పంపిణీ చేశారు. అనంతరం బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు ఉచిత టికెట్‌ను అందజేసి వారితో కలిసి ఎంపీ చిన్ని టికెట్ తీసుకుని ప్రయాణించారు.

# రైతాంగ పోరాటయోధుడు గౌతు లచ్చన్న

●స్వాతంత్ర్య పోరాటంలో లచ్చన్న పాత్ర చిరస్మరణీయం

●సర్దార్ గౌతు లచ్చన్న జయంతికి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): స్వాతంత్ర్య సంగ్రామంలో తెల్లదొరలను ఎదురించి నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న రైతాంగ పోరాట యోధుడని అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్, సుద్దపల్లి డొంక వద్ద ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న అంటే కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని పేద, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాడిన నాయకుడని తెలిపారు. తన జీవితాన్ని దేశం కోసం, ప్రజల శ్రేయస్సు కోసమే అంకితం చేశారని వివరించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో గౌతు లచ్చన్న పోరాటం అనిర్వచనీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా రైతుల హక్కుల కోసం, కార్మికుల సంక్షేమం కోసం పాటుపడ్డారని తెలిపారు. రైతు ఉద్యమాలకు ఆధ్వర్యం వహించి "రైతు బిడ్డ"గా గుర్తింపు పొందారన్నారు. భూమి పంపిణీ, కూలీల సంక్షేమం, విద్యా విస్తరణలో ఆయన తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాలపై గొప్ప ప్రభావం చూపించాయని చెప్పారు. ప్రజలకు ఆయన చేసిన పోరాట ఫలితమే "సర్దార్" అనే బిరుదు అని వివరించారు. నిస్వార్థ సేవ, ప్రజల కోసం నిత్యం కృషి చేసే జిజ్ఞాస నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములకొండ శ్రీను, రావుల మని, వంగర ఏడుకొండలు, గాలి సతీష్ బాబు, కార్పొరేటర్ మీరావలి, డివిజన్ అధ్యక్షులు రియాజ్, బత్తిని శంకర్, ఏమినేడి శ్రీనివాసరావు, పోస్టల్ శ్రీను, అనుమోలు ఏడుకొండలు, గోళ్ళ వెంకటేశ్వరరావు, బత్తిని నారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు ఉన్నత విలువలు చేకూర్చిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న

● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా ఉయ్యూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జంపాన గురునాథరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్నని, ఆయన సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్ అని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారతదేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్లారని, ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న

● టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ బిరుదాంకితులు, బడుగు, బలహీన వర్గాల, రైతాంగ సమస్యల కోసం నిరంతరం పోరాడిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా గొల్లపూడిలోని కార్యాలయంలో లచ్చన్న చిత్రపటానికి మాజీమంత్రి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సర్దార్ గౌతు లచ్చన్న సేవలకు గుర్తుగా ముఖ్యమంత్రి చంద్రబాబు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. భారతదేశంలో వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి.. ఐదు సార్లు శాసనసభ్యుడుగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా ఆయన ప్రజలకు నిరుపమానమైన సేవలందించారని పేర్కొన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం పదవులను సైతం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి లచ్చన్న అన్నారు. తన రాజకీయ గురువు ఎన్జీ రంగా కోసం ఎంపీ పదవికి రాజీనామా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై శ్రీకాకుళం నుండి మద్రాస్ వరకు పాదయాత్ర చేశారని, శాసనసభలో తన వాగ్ధాటితో గ్రామీణ ప్రాంత ప్రజల, రైతుల తరపున గిట్టుబాటు ధరల కోసం అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. మద్రాసు నుండి విడిపోయిన సమయంలో మనకు రావలసిన వాటాలు, హక్కులపై సభలో సమర్థవంతంగా మాట్లాడి తనవంతు పాత్ర పోషించారు అని తెలిపారు. లచ్చన్న కుమారుడు శివాజీ కూడా మూడు దశాబ్దాలు ఆ ప్రాంతంలో ప్రజల మద్దతు పొంది ప్రజాప్రతినిధిగా పనిచేశారు అని తెలిపారు. ఆయన మనవరాలు గౌతు శిరీష ప్రతిపక్షంలో పోరాడిన తీరు.. నేడు శాసనసభలో పోరాడుతున్న తీరు ఆయన ఇచ్చిన స్ఫూర్తిగా నిదర్శనమన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు.

# మానసిక స్థితి క్షీణించే... జగన్ జాతీయ పతాకాన్ని అవమానించాడు

●భారతమాతను అవమానించిన జగన్ వైఖరి దేశానికే ప్రమాదకరం :ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): "కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలన.. రోజురోజుకీ ప్రజల్లో పెరుగుతున్న చంద్రబాబు ప్రతిష్ట.. తాజాగా స్త్రీ శక్తి అమలుతో ప్రజాప్రభుత్వానికి లభిస్తున్న మహిళల ప్రశంసలతో జగన్‌కు దిక్కుతోచడం లేదు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ విజయం.. సూపర్-6 సూపర్ డూపర్ సక్సెస్‌తో జగన్ మానసిక స్థితి పూర్తిగా క్షీణించింది. మతిస్థిమితం కోల్పోయిన భావనలో ఉండబట్టే మాజీ ముఖ్యమంత్రి తానొక భారతీయుడినని, తనకు.. తన దేశానికి ఆగస్ట్ 15 నాడే స్వాతంత్ర్యం లభించిందనే నగ్న సత్యాన్ని విస్మరించాడు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు పసిపిల్లలు మొదలు వయోభారంతో సరిగ్గా కదల్లేని వృద్ధుల వరకు ఓపిక తెచ్చుకొని మరీ తమ దేశభక్తిని చాటుకుంటారు. దేశభక్తిని చాటే నినాదాలు చేయలేకపోయినా కనీసం జాతీయ పతాకానికి నమస్కరించి, భారతమాతను స్మరించుకుంటారు. అందుకు కారణం తాము భారతీయులమనే గొప్ప భావన. తమ దేశం చాలా గొప్పదని.. ఎందరో అమరవీరుల త్యాగాల వల్లే తమకు నేడు స్వేచ్ఛావాయువులు లభించాయనే గౌరవంతో కూడిన ఉన్నతమైన భావన.

**జాతీయ జెండాను అవమానించిన జగన్.. క్షమించరాని తప్పు చేశాడు**

కానీ రాష్ట్రాన్ని ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన వ్యక్తి.. ఒక రాజకీయపార్టీకి అధినేత.. ప్రస్తుతం పులివెందుల నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన జగన్మోహన్‌రెడ్డి మాత్రం స్వాతంత్ర దినోత్సవాన జాతీయ జెండాను అగౌరవపరిచాడు. భారతీయుడననే విషయం మర్చిపోయి తాను పుట్టిన గడ్డను.. తనకు గుర్తింపు అందించిన భారతమాతను విస్మరించి క్షమించరాని తప్పుచేశాడు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాకు వందనం చేయని వ్యక్తి అసలు భారతీయుడేనా అన్న సందేహం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. గొప్పగొప్ప స్థానాల్లో ఉన్నవారు, ఇతర దేశాల అధినేతలు కూడా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అమితంగా అభిమానిస్తారు. అటువంటిది ఈ దేశంలో పుట్టి.. చట్టసభలకు ప్రాతినిధ్యం వహించి.. ప్రజాప్రతినిధిగా ఉన్న జగన్ మాత్రం జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ప్రజలు తనను ఓడించారన్న అక్కసుతో భారతమాతను అవమానించాడు. గెలుపోటములు సమానంగా స్వీకరించలేని వ్యక్తి అసలు నాయకుడు ఎలా అవుతాడో జగనే చెప్పాలి" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

# ఉద్యమ స్ఫూర్తికి సాహసానికి ప్రతీక సర్దార్ గౌతు లచ్చన్న



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, గుంటూరు తూర్పు శాసనసభ్యుడు మొహమ్మద్ నసీర్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు నగర్ కమిషనర్ పులి శ్రీనివాసులు, టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ తదితర బీసీ గౌడ సంఘం నాయకులు బస్టాండ్ ఎదురు ఉన్న గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... ఉద్యమ స్ఫూర్తికి, కార్యదక్షతకు, సాహసానికి ప్రతీక సర్దార్ గౌతు లచ్చన్న.. అణగారిన వర్గాల తరపున నిలబడి ఆయన చేసిన పోరాటాలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించే అవకాశం కూటమి ప్రభుత్వానికి రావడం ఎంతో గర్వకారణమన్నారు. సర్దార్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని ఉద్యమ చరిత్రను స్మరించుకుందాం. రాజకీయాలకు అతీతంగా పేదల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి ఆయన. స్వాతంత్ర్య సమరయోధుడిగా, బలహీన వర్గాలు, రైతు, కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలకు నేతృత్వం వహించారు.

**గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ...**

ఉత్తరాంధ్ర నుంచి ఎగిసిపడ్డ రాజకీయ కెరటం గౌతు లచ్చన్న అని అన్నారు. మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చిన సమయంలో లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి ఆహుతి చేశారు. అంటరానితనం మీద కత్తి ఝుళిపించిన వారిలో ముఖ్యులు లచ్చన్నని.. వారి అడుగు జడలలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు.

**గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ...**

జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి... స్వాతంత్ర్య సమరయోధుడిగా, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నడిపిన ఉద్యమకారుడిగా, రాజకీయ నాయకుడిగా గౌతు లచ్చన్న సాగించిన ప్రయాణం ఆయన్ను మహనీయునిగా నిలబెట్టిందన్నారు.

**టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ...**

గౌతు లచ్చన్న బడుగుబలహీన వర్గాల గొంతుకగా వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి వారి మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. వెనుకబడిన తరగతుల సదస్సుకు అధ్యక్షత వహించి వారి సామాజిక, ఆర్థిక మరియు విద్యాభివృద్ధికి భారత రాజ్యాంగంలో పొందుపరచిన చట్టబద్ధమైన హక్కులు, అధికారాలు సాధించడం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... "స్వాతంత్ర్య ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక పోరాటాల్లో గౌతు లచ్చన్న కీలక పాత్ర పోషించారని, వెనుకబడిన వర్గాల సంక్షేమం, రైతులు -కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం నేటి తరాలకు స్ఫూర్తి అని ఎమ్మెల్యే కొనియాడారు.

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలతో

# జగన్‌రెడ్డికి దిమ్మతిరిగింది

### ఏపీ ఈఎంసీ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): కూటమి వరుస విజయాలతో వైసీపీ అధినేత జగన్‌రెడ్డికి మతి పోయిందని అందుకే సీఎం చంద్రబాబుకు శాపనార్థాలు పెడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ జగన్‌కు దమ్ముంటే అభివృద్ధి సంక్షేమం గురించి చర్చకు రావాలని సవాలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం చూసి భరించలేని జగన్ మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన అరాచకాలకు ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారన్నారు. ఇప్పటికయినా జగన్మోహన్ రెడ్డి మారకపోతే ఆయన పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ కార్యక్రమంలో మహిళ ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి యువగళం అధినేత లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకంతో చెప్పిన హామీల్లో 80 శాతం పూర్తి చేసినట్టు అవుతుందన్నారు. సొంత ఇలాకాలో డిపాజిట్లు కోల్పోయిన జగన్మోహ రెడ్డి విచక్షణ కోల్పోయి బాబుగారిని వయసు ఐపోయింది, నరకానికి పోతారు లాంటి మాటలు మాట్లాడటం ఆయన ఫ్రస్టేషన్ బయట పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, చెంబేటి పెంచలయ్య, బాలా రవి, ధరా విజయ్,నాటకరాణి వెంకట్, కొప్పర్తి హరనాథ్, సింధూర్, తాళ్ళ నరసింహస్వామి, సొల్లేటి ప్రభాకర్,శ్రీపెరంబదూర్ సాయి కృష్ణ, దండూరు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.






# సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళులు

### కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ1909 ఆగస్టు 16న ఆనాటి గంజాం జిల్లా సోంపేటలోని ఒక మారుమూల పల్లెలో జన్మించిన గౌతు లచ్చన్న తనదైన పోరాటాలతో సర్దార్ అనిపించుకున్నారన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం అంతా పోరాడారన్నారు. ఆయన జీవితమంతా ప్రజా పక్షానే ఉన్నారు. అధికారంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో ఉన్నా కూడా తాను సిసలైన ప్రజా నాయకుడినని ఎలుగెత్తి చాటారు. బడుగులు కూడా రాజ్యాంగం ప్రకారం అన్ని హక్కులు అందుకోవాల్సిన వారే అని లోకానికి చాటడమే కాదు ఏలిన వారి కళ్ళు తెరిపించి వారికి ఉన్నత మార్గాలను చూపించిన దార్శనీకుడిగా నిలిచారన్నారు. అనేక సార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. ఆయన సంఘ సంస్కర్తగా ఆధునిక రాజకీయ యోధుడిగా చరిత్రలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం పదవులు సైతం తృణ ప్రాయంగా త్యజించారన్నారు. అందుకే ఆయన అనేక పార్టీలలో చేరినా బయటకు వచ్చేసేవారన్నారు.

# జగన్‌కు జాతీయ జెండాపైనా అక్కసే

### చిత్తూరు టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి

చిత్తూరు, (చైతన్యరథం): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, 79వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కనీసం జాతీయ జెండా ఆవిష్కార కార్యక్రమంలో పాల్గొనకుండా తన అహంకారాన్ని అహంభావాన్ని మరొకసారి చాటుకున్నారని చిత్తూరు టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ధ్వజమెత్తారు. 79వ స్వతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని తన కార్యాలయంలో తన మాజీ సలహాదారుడైన సజ్జల రామకృష్ణారెడ్డి చేత జెండా ఎగర వేయించి, తాడేపల్లిలోని తన నివాసంలో ఉంటూ కూడా ఆవిష్కరణ కార్యక్రమాన్ని బహిష్కరించడం, కనీసం ఒక జెండా వందనం కూడా చేయలేనటువంటి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర రాజకీయాలకు అర్హుడు కాదని దుయ్యబట్టారు. దేశం స్వతంత్రం కోసం వేలాదిమంది స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాల్ని, సర్వస్వాన్ని త్యాగం చేసి దేశానికి స్వతంత్రం తెచ్చిపెడితే కనీసం స్వతంత్ర సమరవీరుల పోరాటానికి చిహ్నంగా జండా ఆవిష్కరణలో కూడా పాల్గొనక పోవడం నిజస్వరూపాన్ని మరొక్కసారి జగన్మోహన్ రెడ్డి చాటుకున్నారన్నారు. ఎంతసేపు ధనార్జన, దోపిడీ తప్పించి మరొక ధ్యాస లేని జగన్మోహన్ రెడ్డి మువ్వన్నెల జెండాని, స్వతంత్ర సమరయోధులను అవమానపరచడమే అవుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డికి పులివెందుల ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, ప్రజల పైన, తన సొంత నియోజకవర్గ ఓటర్ల పైన తీవ్ర ఆగ్రహంతో ఉన్న సందర్భంగా తన కోపాన్ని ఈ విధంగా స్వతంత్ర సమరయోధుల పైన, జెండా పైన చూపించడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన మాట చెప్పినట్లుగా ఇచ్చిన హామీ ఇచ్చినట్లుగా సూపర్ సిక్స్ పథకాలన్నీ కూడా అమలు చేస్తుండటంతో తీవ్రమైనటువంటి నిరాశకు కూడా లోనై జండా ఆవిష్కరణగా కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి బహిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షులు మేషక్ పాల్గొన్నారు.





రాయచోటిలో వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి మండిపల్లి

# గుంతలు పూడ్పించిన డాక్టర్ గణేష్ కుమార్

### కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక 47 డివిజన్, కామాటి వీధిలో ఏర్పడిన గుంతలను డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ పూడ్పించారు. ఈ కార్యక్రమంలో కుమార్, పొలిటికల్ టీం అధ్యక్షుడు కలవకుంట భాస్కర్, బూత్ ఇంచార్జిలు, కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, సునీల్ సింగ్ గౌడ్, సాధన రత్నం, కుప్పయ్య, కాంట్రాక్టర్లు అంబ్రెల్లా సిమ్మయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు జనబాంధవుడు సీఎం చంద్రబాబు

### దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని నమ్మిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ మాట నిలబెట్టుకున్నారని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చే ప్రధాని బీమా పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా జోడించి ఏడాదికి 20 వేల రూపాయలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్నికల హామీలలో సూపర్ సిక్స్ పథకాలలో ఒక పథకంగా ఇచ్చిన హామీని అమలు చేసే మన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శి నుంచే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నిధులు విడుదల చేశారన్నారు. దర్శి నియోజకవర్గంలో కూడా 45 వేల మందికి రెండున్నర కోట్ల రూపాయలు రైతుబంధు పథకం తొలి విడత ఒక్కొక్కరికి 7000 చొప్పున నిధులు విడుదలయ్యాయి. పాలకులకు మంచి చేయాలన్న సంకల్పంతో, చేస్తున్న పాలనకు వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాడన్నారు. డ్యాములన్నీ నీటితో కళకళలాడుతున్నాయన్నారు ఏడాది ఖరీఫ్ సీజన్ త్వరగా ప్రారంభమయిందన్నారు. రైతుల కోసం, రైతుల అభ్యున్నతి కోసం అధునాతన యంత్ర పరికరాలతో డ్రోన్ ల ద్వారా పొలాలకు మందులు పిచికారి చేసే యంత్రాలను సరఫరా చేశారన్నారు. ఎరువులు, పురుగు మందులు విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల పెట్టుబడికి ఆసరాగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ నగదును ఇచ్చిన మాట ప్రకారం విడుదల చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమయిందన్నారు.



# నంద్యాలలో హోరెత్తిన అన్నదాత సుఖీభవ ర్యాలీ

## ట్రాక్టర్ నడిపి సందడి చేసిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్



నంద్యాల, (చైతన్యరథం): అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని. సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా చంద్రన్న పాలన కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎడీ ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నిధులను మంజూరు చేయడంతో శనివారం మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో స్థానిక టేక్కే మార్కెట్ యార్డ్ నుంచి శ్రీనివాస్ సెంటర్ మీదుగా సంజీవనగర్ గేట్ మున్సిపల్ ఆఫీస్ నుంచి పద్మావతి నగర్ రోడ్డు వరకు రైతులు ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 ట్రాక్టర్లతో నంద్యాలలోని టేక్కే మార్కెట్ యాడ్ నుంచి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ చంద్రన్న పవన్ అన్న నరేంద్ర మోడీ సుఖీభవ' అంటూ ట్రాక్టర్ల ర్యాలీపై హోరెత్తించారు. ఎన్నికల హామీ నిలబెట్టుకుని అన్నదాత సుఖీభవ పథకం కింద తొలివిడతగా రూ.7వేలు చొప్పున జమ చేసిన సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అన్నారు. 'వైసీపీ పాలనలో రైతులు అడుగుడునా దగా పడ్డారని మంత్రి పేర్కొన్నారు.

అన్నదాతకు ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబునాయుడు ధాన్యం కొనుగోలు సమయంలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారన్నారు. వరి, అరటి, మామిడి, మొక్కజొన్న సాగు చేసిన రైతులను ఆదుకుంటున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతుల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. 15 నుంచి మహిళలకు ఉచిత స్త్రీ బస్సు పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. అనంతరం ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేసిన రైతులందరికీ, నియోజకవర్గ మండలాల కూటమి నాయకులకు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్‌రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్ లతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ టిడిపి అధ్యక్షులు, నంద్యాల టీడీపీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి సవితను కలిసిన కూటమి నేతలు

పెనుకొండ, (చైతన్యరథం): రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవితను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జంగం సంక్షేమ, అభివృద్ధి క్షార్పొరేషన్ చైర్మన్ వి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. జంగం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశమిచ్చినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సవితను కలిసిన వారిలో పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

# యువతరానికి గౌతు లచ్చన్న జీవితం ఆదర్శం

పుట్టపర్తి, (చైతన్యరథం): కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతోత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న జీవితం నేటి యువతరానికి ఆదర్శం అని కొనియాడారు.



# కడప నగరానికి అవార్డుల పంట



కడప నగరంలోని మూసాపేట కూడలి

కడప, (చైతన్యరథం): కడప నగరానికి మరో కీర్తి దక్కింది. జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఇప్పటికే ముందు వరుసలో నిలిచింది. తాజాగా జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా భావించే 'స్కోచ్' అవార్డుకు ఎంపికైంది. సెప్టెంబర్ 20న ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమానికి –హాజరై అవార్డు స్వీకరించాలని స్కోచ్ ప్రతినిధులు కడప నగర పాలక కమిషనర్ మనోజ్ రెడ్డికి ఈ –మేరకు శుక్రవారం లేఖ పంపారు. 'ఉద్యాన వనాలు, రహదారుల కూడళ్ల అభివృద్ధి సుందరీకరణ' విభాగంలో కడప నగరపాలక సంస్థ దేశంలోని వివిధ నగరాలతో పోటీ పడింది. పలు అంశాలను పరిగణనలోకి తీసుకున్న నిర్ణేతలు చివరికి కేఎంసీని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. నగరంలోని ఉద్యాన వనాలు, కూడళ్ల అంశంలో అవార్డు సాధించగలమన్న నమ్మకంతో పోటీ పడినట్లు కమిషనర్ చెప్పారు. వివిధ దశలను దాటుకుంటూ అవార్డు సాధించినందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకారంతో నగరాన్ని అన్ని అంశాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# మనిషి జీవితానికి నయనం ప్రదానం

## మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): ప్రతి మనిషికి కళ్లు ఎంతో ప్రధానమైనవని మన జీవితాలకు ఆ నేత్రాలే వెలుగులని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి ఉచిత కంటి వైద్య పరీక్షల నిర్వాహకులను కొనియాడారు. పుట్టపర్తి మండలంలోని జగరాజు పల్లిలో ప్రభాస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో సంస్థ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మనిషికి కళ్ళు లేకపోతే జీవితమంతా అంధకారమే అన్నారు. బెంగళూరుకు చెందిన మంజునాథ నేత్రాలయం సహకారంతో జగరాజుపల్లికి చెందిన ప్రభాస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు అనిల్ కుమార్, సికిందర్ తోపాటు మరికొంత మంది వైద్య బృందం సుమారు 127 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఆరోగ్య వైద్య శిబిరాలు అందించేందుకు యువత ముందుకు రావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం సంస్థ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కంటి ఉచిత వైద్య శిబిరానికి 127 మంది హాజరయ్యారని, వీరిలో 37 మందికి కంటి వైద్య చికిత్సలు అవసరమని గుర్తించి వీరిని చికిత్స నిమిత్తం బెంగళూరులోని మంజునాథ నేత్రాలయ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీగా తరలి వచ్చి సహాయ సహకారాలు అందించిన గ్రామస్తులకు,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కూటమిది రైతు సంక్షేమ ప్రభుత్వం

## ధర్మవరంలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ, భారీగా తరలివచ్చిన రైతులు, టీడీపీ నేతలు

ధర్మవరం, (చైతన్యరథం): ఇది రైతు సంక్షేమం ప్రభుత్వమనీ, రైతులు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అని ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య పేర్కొన్నారు శనివారం ధర్మవరం పట్టణంలో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ఎర్రగుంట తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుంచి గాంధీ నగర్ సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది రైతులు, టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్రంలో దాదాపు లక్షలాదిమందికి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు మొదటి విడత ద్వారా 7000 రైతు ఖాతాకు జమ చేశామని తెలిపారు.



గతంలో జగన్ రెడ్డి 15000 ఇస్తామని చెప్పి... కొంతమందికి ఇచ్చారన్నారు. కానీ నేడు పార్టీలకు అతీతంగా రైతుల విషయంలో ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకాన్ని 20,000వేలు పెంచి అందరికి ఇస్తున్నారని అన్నారు ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాంతం గుర్తు పెట్టుకుని కృతజ్ఞతగా అండగా ఉండాలని కోరారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద నగదును జమ చేసి రైతుల మదిలో నిలిచిపోయాడని అన్నారు. సూపర్ సిక్స్ హామీల ను 90 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, అమలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, జక్కంపూటి సత్యనారాయణ, ప్రభాకర్ నాయుడు, రమేష్ బాబు,తుమ్మల మనోహర్, చల్లా శ్రీనివాసులు, సురేంద్ర, గంటాపురం జగ్గు, తాడి మర్రి కన్వీనర్ కూచి రాము, హర్ష, గొట్లూరు శ్రీనివాసులు, విజయ్ సారధి, మేకల రామాంజనేయులు, ఏలుకుంట్ల రమణ,విజయ్ చౌదరి,జంగం నరసింహులు, ఆజాద్, రాఘవ రెడ్డి, అదేప్ప నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు. పార్టీ నేతలకు కార్యకర్తలకు పరిటాల శ్రీరామ్ అభినందనలు అన్నదాత సుఖీభవ పథకం కింద ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలతో చేపట్టిన సంఘీభావ ర్యాలీకి తరలివచ్చిన టీడీపీ నేతలకు కార్యకర్తలకు అభిమానులకు ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అభినందనలు తెలిపారు.




## ముగింపు దిశగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం

- అగ్రదేశాల మధ్య ఏకాభిప్రాయానికి గట్టి కృషి
- తాజా పరిణామాలతో భారత్ ఆశాభావం

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా అలాస్కా వేదికగా అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య జరిగిన సమావేశాన్ని భారత్ స్వాగతించింది. ఈ భేటీలో భాగంగా సాధించిన పురోగతిని అభినందిస్తున్నట్లు పేర్కొంది. భారత విదేశాంగశాఖ ఈ మేరకు ఓ ప్రకటన విడుదలచేసింది."అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్‌ల మధ్య అలాస్కాలో జరిగిన సమావేశాన్ని స్వాగతిస్తున్నాం. శాంతి సాధన దిశగా వారి ప్రయత్నాలు ఎంతో ప్రశంసనీయం. ఈ భేటీలో సాధించిన పురోగతిని అభినందిస్తున్నాం. చర్చలు,దౌత్యం ద్వారా మాత్రమే సమస్య పరిష్కారానికి ముందుకెళ్లాలి.ఉక్రెయిన్ సంక్షోభానికి వీలైనంతత్వరగా తెరపడాలని ప్రపంచంకోరుకుంటోంది" అని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. ట్రంప్, పుతిన్ భేటీ అయ్యేందుకు ముందుకు రావడాన్ని కూడా భారత్ ఇటీవల స్వాగతించిన విషయం తెలిసిందే. "ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికేందుకు ఇదో అవకాశంగా భావిస్తున్నాం. ఇది యుద్ధాల కాలం కాదన్న ప్రధాని నరేంద్ర మోదీ సందేశానికి ఈ ప్రయత్నాలు దోహదం చేస్తాయి" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

**పైలట్ చాకచక్యంతో అంతా క్షేమం**

ముంబయి విమానాశ్రయంలో ఇండిగో విమానానికి ప్రమాదం తప్పింది. ఎయిర్పోర్టులో ల్యాండ్ చేసే ప్రయత్నంలో విమానం తోక భాగం రన్వేను తాకింది. అయితే, మళ్లీ గాల్లోకి లేచిన విమానం, రెండోసారి సురక్షితంగా ల్యాండ్ కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇండిగో విమానయాన సంస్థ ఈ ఘటనను ధ్రువీకరించింది. "ఇండిగో ఎయిర్బస్ ఏ321 విమానం ముంబయి విమానాశ్రయంలో దిగేందుకు సిద్ధమైంది. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా ల్యాండ్ చేసే పరిస్థితి లేకపోవడంతో, రన్వేపై తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు పైలట్ దాన్ని మళ్లీ గాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే విమానం తోక భాగం రన్వేను తాకింది. రెండో ప్రయత్నంలో సురక్షితంగా దిగింది" అని ఇండిగో ప్రతినిధి తెలిపారు. అయితే, విమానం ఎక్కడినుంచి వచ్చింది? ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే విషయాన్ని వెల్లడించలేదు. ప్రయాణికులు, సిబ్బంది, విమాన భద్రత తమ ప్రాధాన్యమని ఇండిగో సంస్థ తెలిపింది. దీని కోసం అన్ని సేఫ్టీ ప్రొటోకాల్స్ పాటిస్తున్నట్లు వెల్లడించింది. ఆ విమానానికి అవసరమైన తనిఖీలు, మరమ్మతులు చేపడతామని, సంబంధిత క్లియరెన్సులు వచ్చిన అనంతరమే కార్యకలాపాలను పునఃప్రారంభిస్తామని తెలిపింది.

# ఓట్ల చోరీ ఆరోపణలకు ఈసీ చెక్

## త్వరలోనే మీడియా సమావేశం

కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఈ నెల 17న మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ ఓటు అధికారయాత్రను ప్రారంభించనున్న రోజే ఈసమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న ప్రెస్ కాన్ఫరెన్స్ వెనుక అసలు కారణాన్ని వెల్లడించనప్పటికీ.. కొంత కాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. బిహార్‌లో ఓట్ల ప్రత్యేక సమగ్రసవరణ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీకి గురయ్యాయని రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించారు. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల చోరీ జరిగిందన్నారు. ఈ ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరింది.లేనిపక్షంలో దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామాల నడుమే కీలక సమావేశానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.




## నేడు వ్యోమగామి శుభాంశు శుక్లా భారత్‌కు రాక

### రేపు ప్రధానితో భేటీ





యాక్సియం-4 మిషన్‌తో భారత రోదసి చరిత్రలో వ్యోమగామి శుభాంశు శుక్లా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన భారత్కు పయనమయ్యారు. రాగానే ప్రధాని మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యాక్సియం-4 మిషన్ విజయవంతం తర్వాత తొలిసారి భారత్‌కు వస్తున్నానంటూ శుక్లా పోస్టు ద్వారా తెలిపారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు విమానంలో కూర్చున్నప్పుడు భావోద్వేగానికి గురైనట్లు తెలిపారు. మిషన్ కోసం గతేడాది నుంచి తన స్నేహితులు, కుటుంబసభ్యులకు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇది తనను ఎంతో బాధించిందన్నారు. వారిని కలిసి తన అనుభవాలను పంచుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను విమానంలో కూర్చొన్న ఫొటోను పంచుకున్నారు. ఆదివారం భారత్‌కు రానున్న శుక్లా, సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి. ఇటీవల నిర్వహించిన యాక్సియం-4 మిషన్ ప్రయోగం విజయవంతమయింది. రోదసిలో 18 రోజులు గడిపి మన వాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను నిర్వహించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం గత నెల 15న భూమికి తిరిగి వచ్చింది. వచ్చిన వెంటనే వ్యోమగాములను క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్ స్కీ పోలండ్). టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు.

## తీహార్ జైలులో ఖైదీలకు సత్ప్రవర్తనపై శిక్షణ

**1,500 మందికి శిక్ష తగ్గింపు**

దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తీహార్ జైల్లోని దాదాపు 1,500 మంది దోషులకు సత్ప్రవర్తన కింద శిక్షను తగ్గిస్తున్నట్లు జైళ్ల శాఖ డీజీ సతీశ్ గోల్చా వెల్లడించారు. ఢిల్లీ జైళ్లలో రద్దీని నియంత్రించేందుకు రూ.145.58 కోట్లతో నరేలాలో కొత్త జైలును నిర్మించనున్నట్లు తెలిపారు. తిహార్ జైలు ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. "జైళ్లోని 1,497 ఖైదీలను శిక్ష తగ్గింపునకు అర్హులుగా గుర్తించామన్నారు. జైల్లో వారి నడవడికను బట్టి ఇప్పుడు 15-25 రోజుల వరకు శిక్ష కాలాన్ని తగ్గిస్తున్నామని వెల్లడించారు. ఖైదీలకు విద్య, నైపుణ్యాలను అందించేందుకు ఉద్దేశించిన కార్యక్రమాన్ని బలోపేతం చేస్తున్నాం. ఉస్మానియా యూనివర్సిటీ సహకారంతో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ డెవలప్మెంట్ చేపట్టిన 'ఉన్నతి' కార్యక్రమం కింద 600 మంది ఖైదీలకు సత్ప్రవర్తనపై శిక్షణ ఇస్తున్నాం. జైలు భద్రత కోసం నిఘా విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఖైదీలకు జైల్లోనే చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్యులను నియమిస్తున్నామన్నారు. ఢిల్లీ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.145.58 కోట్లతో నరేలాలో కొత్త జైలును నిర్మిస్తామని వెల్లడించారు.




# మొరాయిస్తున్న తుంగభద్ర గేట్లు

## వెంటాడుతున్న వరద ముప్పు

కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సాగు, తాగునీటిని అందిస్తున్న తుంగభద్ర జలాశయ భద్రతకు గేట్ల రూపంలో మరో ప్రమాదం పొంచి ఉంది. జలాశయంలోని మొత్తం 33 గేట్లలో మరో ఏడు గేట్లు కూడా పనిచేయడం లేదని తాజాగా ఇంజినీర్ల పరిశీలనలో తేలింది.



గతేడాది ఆగస్టు 10న 19వ గేటు కొట్టుకుపోవడంతో స్టాప్ లాగ్‌లను ఏర్పాటు చేయడం తెలిసిందే. వచ్చే ఏడాది జూన్‌లోగా మొత్తం 33 గేట్లను మార్చాలన్న ఉద్దేశంతో జలాశయం సమీపంలోని గదగలో గేట్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. అంతలోనే మరో ఏడు (4, 11, 18, 20, 24, 27, 28) గేట్లూ ప్రమాదంలో ఉన్నాయని తేలింది. దీంతో ఎంత వరద వచ్చినా వాటిని మాత్రం ఎత్తకూడదని ఇంజినీర్లు నిర్ణయానికి వచ్చారు. 4వ గేటునూ ఓ అడుగుదాకా ఎత్తవచ్చు, తరువాత అదీ మొరాయిస్తోందని తెలిసింది. ప్రస్తుతం జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. మూడు గేట్లను మాత్రమే పైకెత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేస్తున్నారు. మిగిలిన వరదను కాలువలకు వదులుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఏ క్షణంలోనైనా డ్యాంకు వచ్చే వరద పెరగవచ్చు. నిరుడు లక్ష క్యూసెక్కుల వరద వస్తున్న సమయంలో 19వ గేటు కొట్టుకుపోయింది. ఇప్పుడూ అదే స్థాయిలో వరద వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న గేట్ల పరిస్థితిపై ఆందోళన నెలకొంది.

# ముగిసిన అలస్కా భేటీ

- నిర్మాణాత్మకంగానే సాగిందన్న ట్రంప్, పుతిన్
- ఒప్పందాలకు మరికొన్ని అంశాలు తేలాల్సి ఉందని ప్రకటన
- తదుపరి త్రైపాక్షిక భేటీ మాస్కోలోనని వెల్లడి
- ఉక్రెయిన్ యుద్ధంపై కొలిక్కిరాని చర్చలు
- ఇక ఒప్పందం.. జెలెన్‌స్కీ చేతుల్లోనే: ట్రంప్
- శాంతి ఒప్పందానికి సిద్ధమైతేనే మలి భేటీ: పుతిన్
- జెలెన్ స్కీతో ఫోన్ కాల్ మాట్లాడిన ట్రంప్
- పుతిన్ ఆశ్చర్యపోయేలా ట్రంప్ 'పవర్ ప్లే'



అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరిగిన కీలక భేటీ 2.30 గంటలకు పైనే సాగి.. ఎలాంటి ఫలితం లేకుండానే ముగిసింది. అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఇరువురు నేతలు భేటీ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. సమావేశం ఫలప్రదమైందన్నారు. భేటీలో అనేక అంశాలు చర్చించామని,ఎంతో పురోగతి ఉందన్నారు. అయితే కొన్ని సమస్యలు పరిష్కరించుకోవాల్సి ఉన్న నేపథ్యంలో తుది ఒప్పందం మాత్రం కుదరలేదన్నారు. అన్ని విషయాలను పరిష్కరించుకొని అధికారికంగా ఒప్పందంపై సంతకం చేసే వరకు ఒప్పందం జరగదన్నారు. మరోసారి రష్యా-అమెరికాలు భేటీ అయ్యేలోగా తాను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, యురోపియన్ యూనియన్ నేతలతో మాట్లాడతానని ట్రంప్ తెలిపారు. పుతిన్ మాట్లాడుతూ... అలాస్కా సమావేశం నిర్మాణాత్మకంగా జరిగిందన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు తాను నిజాయతీగా ఉన్నట్టు తెలిపారు. ఈ సమావేశం వివాదానికి ముగింపు పలకడానికి ప్రారంభ స్థానంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. ట్రంప్ తనకున్న సంబంధం వ్యాపారం లాంటిదని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాల విషయాలలో క్లిష్టకాలంలో అధ్యక్షుడు ట్రంప్‌తో మాస్కో మంచి సంబంధాలు ఏర్పరచు కుందని పుతిన్ వెల్లడించారు. ట్రంప్ అధికారంలో ఉండి ఉంటే ఉక్రెయిన్‌తో రష్యాకు యుద్ధం వచ్చి ఉండేది కాదని పుతిన్ మరో మారు పేర్కొన్నారు.

### ఒప్పందం.. జెలెన్‌స్కీ చేతుల్లోనే..

డీల్ పూర్తికావడంపై నిర్ణయం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చేతుల్లోనే ఉందని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఫాక్స్ న్యూస్ ప్రతినిధి సియాన్ హానిటీతో మాట్లాడుతూ "ఒప్పందం చేసుకోవాలని జెలెన్‌స్కీకి సూచిస్తా. కానీ, వాళ్లు నిరాకరించే అవకాశం ఉంది. రష్యా శక్తిమంతమైన దేశం. పుతిన్-జెలెన్‌స్కీల సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నా. అందులో నేనూ చేరే అవకాశం ఉంది" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. పుతిన్‌తో ఏయే విషయాలు చర్చించారు..? ఇంకా మిగిలి ఉన్న అంశాలేంటనే విషయంపై వివరించేందుకు ట్రంప్ నిరాకరించారు. అంతకుముందు పుతిన్ మాట్లాడుతూ.. జెలెన్‌స్కీతో భేటీ అయ్యేందుకు వ్యతిరేకం కాదని, కొన్ని షరతులకు తప్పనిసరిగా అంగీకరించాలన్నారు. సంతకాలు చేయడానికి శాంతి ఒప్పందం సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే భేటీ ఉంటుందని క్రెమ్లిన్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

సుమారు ఐదేళ్ల విరామం తర్వాత డొనాల్డ్ ట్రంప్, పుతిన్‌ల మధ్య జరిగిన సమావేశాన్ని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనించాయి. 2022లో తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే ఉక్రెయిన్ యుద్ధం జరిగేది కాదని ట్రంప్ పదేపదే చెబుతుండటంపై తాజా భేటీలో పుతిన్ స్పందించారు. ఆ వ్యాఖ్యలను సమర్థిస్తూ.. ట్రంప్ వైట్‌హౌస్‌లో ఉండుంటే యుద్ధం ప్రారంభమయ్యేది కాదన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై బదులిస్తూ "అవును. ఆ విషయాన్ని నేనూ ధ్రువీకరిస్తున్నా' అన్నారు. రష్యా, అమెరికా సంబంధాలు చాలా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నాయని చెప్పిన పుతిన్.. ప్రస్తుతం ఇరు దేశాలు నేరుగా మంచిసంబంధాలు ఏర్పరచుకున్నాయని అన్నారు. పరిస్థితులను సరిదిద్దుకునేందుకు ఇది ఎంతో అవసరమన్నారు. ట్రంప్ చొరవను ప్రశంసిస్తూనే.. ఉక్రెయిన్‌కు భద్రత కల్పించాలన్న అమెరికా అధ్యక్షుడి వాదనతో తాను ఏకీభవిస్తున్నట్లు చెప్పారు.

### ఆకస్మిక ఆహ్వానం..

ట్రంప్, పుతిన్ భేటీ అనంతరం సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. అలాస్కా సమావేశం వివరాలను వెల్లడించిన అనంతరం పుతిన్ ఇంగ్లీష్‌లో మాట్లాడుతూ తదుపరి భేటీ మాస్కోలో ఉంటుందని ప్రకటించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. ఆహ్వానం ఆసక్తికరంగా ఉందని, అది జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

### శాంతి ఒప్పందమే యుద్ధానికి పరిష్కారం

**ట్రూత్ సోషల్‌లో ట్రంప్ వ్యాఖ్య**

ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత పుతిన్‌లు అలాస్కా వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమమార్గంగా పేర్కొన్నారు. కాల్పుల విరమణ నిలబడే అవకాశాలు తక్కువేనన్నారు. అదేవిధంగా జెలెన్స్కీ అమెరికా పర్యటనను ధ్రువీకరించారు. "అలాస్కాలో ఇదొక గొప్ప, విజయవంతమైన రోజు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశం బాగా జరిగింది. అదేవిధంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, నాటో సెక్రటరీ జనరల్, ఇతర ఐరోపా నేతలతో ఫోన్‌లో వేర్వేరుగా మాట్లాడాను. నేరుగా శాంతి ఒప్పందానికి వెళ్లడమే యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గంగా ఓ నిర్ణయానికి వచ్చాం. కాల్పుల విరమణ తరచూ ఉల్లంఘనలకు గురయ్యే అవకాశం ఉంది. జెలెన్స్కీ సోమవారం ఓవల్ కార్యాలయానికి రానున్నారు. అన్ని సవ్యంగా సాగితే.. పుతిన్ సమావేశాన్ని షెడ్యూల్ చేస్తాం. తద్వారా లక్షలాది ప్రజల ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుంది" అని ట్రంప్ రాసుకొచ్చారు.

### జెలెన్స్కీతో ట్రంప్ ఫోన్ కాల్

భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, యూరోపియన్ నేతలతో ట్రంప్ ఫోన్లో మాట్లాడారు. ఈ క్రమంలోనే సోమవారం జెలెన్స్కీ, ట్రంప్ వాషింగ్టన్‌లో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ విషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం విమానంలో తిరుగు ప్రయాణం చేస్తూ.. ట్రంప్ ఈ కాల్ మాట్లాడినట్టు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్స్కీ ఎక్స్ వేదికలో ధ్రువీకరించారు. ట్రంప్‌తో గంటన్నరకు పైగా ఫోన్లో మాట్లాడానన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని పునరుద్ఘాటించానని చెప్పారు. పుతిన్‌తో సమావేశంలో చర్చించుకున్న ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. త్రైపాక్షిక సమావేశంపై ట్రంప్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతిస్తున్నట్టు వెల్లడించారు. కీలక అంశాలపై చర్చించుకునేందుకు అది మంచి వేదిక అవుతుందన్నారు. పరిస్థితులను చక్కదిద్దే బలం అమెరికాకు ఉందని ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. సోమవారం వాషింగ్టన్ డీసీలో ట్రంప్‌తో సమావేశం కానున్నట్టు పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించే అన్ని విషయాల పై అక్కడ చర్చిస్తానన్నారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపారు.

### ట్రంప్ పవర్ ప్లే చూసి ఆశ్చర్యపోయిన పుతిన్

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు.

అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్ హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీవల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమే..!

### 'బీస్ట్'లో కలిసి ప్రయాణించి..

వీరి భేటీ సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నెంబర్ ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్టులో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.








## భారత్‌కు ఊరట లభించినట్టేనా?

### పుతిన్ భేటీ తరువాత సుంకాలపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు

రష్యా చమురును కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అదనపు సుంకాలతో విరుచుకు పడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అనంతరం కాస్త వెనక్కి తగ్గినట్టు కన్పిస్తోంది. అదనపు టారిఫ్ అంశంపై పునరాలోచన చేస్తానని.. పుతిన్‌తో కీలక భేటీ అనంతరం వ్యాఖ్యానించడం గమనార్హం. ఉక్రెయిన్‌పై జరుగుతున్న సుదీర్ఘ యుద్ధం ఆపడమే లక్ష్యంగా ట్రంప్.. పుతిన్‌తో భేటీ అయ్యారు. అలాస్కా వేదికగా రెండున్నర గంటలపాటు సాగిన సమావేశంలో యుద్ధం ముగింపునకు ఎలాంటి ఒప్పందం జరగ లేదు. భేటీ సానుకూలంగానే జరిగినట్టు మాత్రం ట్రంప్ తెలిపారు. సమావేశం అనంతరం మీడియా వద్ద సుంకాల అంశాన్ని ప్రస్తావించారు. "ఈ రోజు జరిగిన పరిణామాల తర్వాత.. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై సుంకాల గురించి ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని నేను అనుకోవడం లేదు. దీనిపై రెండు, మూడు వారాల్లో పునరాలోచన చేస్తా. ప్రస్తుతానికి సమావేశం సాఫీగా జరిగింది" అని వెల్లడించారు. కాగా.. పుతిన్‌తో భేటీకి ముందు కూడా ట్రంప్ దీని గురించి ప్రస్తా వించారు. భారత్‌ను ఉద్దేశిస్తూ రష్యా తన చమురు క్లయింట్‌ను కోల్పోయిందని వ్యాఖ్యానించారు. అయితే, ప్రస్తుతానికి భారత్, చైనాలాంటి దేశాలపై అదనపు టారిఫ్‌లు విధించే ఉద్దేశం లేదన్నారు. పుతిన్‌తో భేటీ తర్వాత టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రస్తుతానికి రష్యాతోపాటు మాస్కో చమురు కొంటున్న దేశాలపైనా సుంకాలు ఉండకపోవచ్చని ట్రంప్ తన వ్యాఖ్యలతో సంకేతాలు ఇచ్చినట్లయింది.

# ఏసీఏ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని చిన్ని

**- కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్**



విజయవాడ: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. తాడేపల్లిలోని విజయవాడ క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవి ఎన్నిక సాంకేతిక కారణాలతో వాయిదా పడగా.. 34 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మూడేళ్ల కాలపరిమితితో ఏపీలో క్రికెట్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయనుంది. భవిష్యత్తులో చేపట్టే పనులు, స్టేడియాల నిర్మాణం, టోర్నమెంట్ల నిర్వహణపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఎన్నికకు మాజీ ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని మాట్లాడుతూ.. తమపై కార్యవర్గం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. రాబోయే మూడేళ్లలో ఏసీఏ ద్వారా క్రికెట్ అభివృద్ధికి, స్టేడియాల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీకి చెందిన క్రికెట్ క్రీడాకారులను అంతర్జాతీయ మ్యాచుల్లో, ఐపీఎల్లో ఆడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అందుకు కావాల్సిన సపోర్టింగ్ స్టాఫ్, కోచ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నం స్టేడియంలో జరుగుతున్న ఏపీఎల్ సీజన్-4 విజయవంతంగా జరుగుతోందన్నారు. ఏసీఏ ప్రతిష్ఠ మరింతగా పెంచే విధంగా కృషి చేస్తామని కేశినేని చిన్ని హామీ ఇచ్చారు.

# సంజును ఇస్తే.. ఇద్దరిని ఇస్తాం

**- రాజస్థాన్‌కు కోల్‌కతా ఆఫర్**



ఐపీఎల్ 2026 సీజన్ కోసం సంజు శాంసన్‌ను తీసుకుని కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే యోచనలో కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) ఉన్నట్లుగా తెలుస్తోంది. గత సీజన్‌లో అజింక్య రహానె జట్టును నడిపించాడు. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) సారథిగా ఉన్న సంజు శాంసన్ ఆ జట్టును వీడేందుకు సిద్ధమయ్యాడు. అతడిని ట్రేడింగ్ ప్రక్రియలో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) తీసుకుంటుందనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆ రేసులోకి కోల్‌కతా కూడా వచ్చింది.రాజస్థాన్‌కు ఓ ఆఫర్‌తో కేకేఆర్ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.సంజును తమకు ఇస్తే.. తమ జట్టు నుంచి ఇద్దరిని తీసుకొనేందుకు అంగీకరిస్తామని ఆర్ఆర్‌కు కేకేఆర్ మేనేజ్‌మెంట్ హామీ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.

**ఇద్దరు ప్లేయర్లతో పాటు నగదు కూడా..**

గత మెగా వేలానికి ముందు రాజస్థాన్ రూ.18 కోట్లకు సంజును అట్టిపెట్టుకుంది. అతడిని ట్రేడింగ్‌లో బదిలీ చేయాలంటే ఆధరకు సరిపడేంత స్థాయి ఆటగాళ్లనే తీసుకోవాలి. రాజస్థాన్ మాత్రం సంజును ఇచ్చేసి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని సీఎస్‌కే ఎదుట ఆఫర్ పెట్టింది. కానీ, చెన్నై అందుకు అంగీకరించలేదని సమాచారం. ఇప్పుడు కేకేఆర్ ప్రతిపాదనతో మాత్రం రాజస్థాన్‌కు ఇద్దరు ప్లేయర్లతోపాటు నగదు కూడా బాగానే గిట్టుబాటు కానుంది. ఎందుకంటే కేకేఆర్ వదులుకోవాలనుకున్న ఇద్దరు ప్లేయర్ల విలువ రూ. 7 కోట్లలోపే కావడం గమనార్హం. కోల్‌కతా గత మెగా వేలంలో రఘువంశీని రూ. 3కోట్లకు,రమణ్ దీప్ సింగ్‌ను రూ. 4 కోట్లకు తీసుకుంది. వారిద్దరినీ ట్రేడింగ్‌లో రాజస్థాన్‌కు ఇస్తే అదనంగా రూ. 11 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. సంజును కేకేఆర్ తీసుకుని కెప్టెన్సీ అప్పగించే అవకాశాలే ఎక్కువ. ఇప్పుడున్న అజింక్య రహానె ఎక్కువ సీజన్లు ఆడే అవకాశం లేదు. అదీకాకుండా కోల్‌కతా జట్టులో భారత వికెట్ కీపర్ లేకపోవడం కూడా సంజుకు కలిసొచ్చే అంశమే.

మరోవైపు రాజస్థాన్‌కు సరైన ఫినిషర్ అవసరం ఉంది. రమణ్ దీప్ సింగ్, రఘువంశీలను ఆర్ఆర్ తీసుకుని ఫినిషర్ బాధ్యత అప్పగిస్తారని విశ్లేషకుల అంచనా. లోయర్ మిడిలార్డర్లో బౌలింగ్ తోపాటు బ్యాటింగ్ చేయగలగడం రమణ్ దీప్ ప్రత్యేకత. రాజస్థాన్ టాప్ ఆర్డర్లో పెద్ద సమస్యలు లేకపోయినా... పేస్ బౌలింగ్ కమ్ బ్యాటర్ లోటు మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దానిని పూరించేందుకు ట్రేడింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలనేది ఆర్ఆర్ వ్యూహం.

# గిల్‌ను టీ 20 జట్టులోకి తీసుకోవాలి

టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఆసియా కప్‌లో ఆడే భారత జట్టుపై తన అంచనాలను వెల్లడించాడు. ఆ మేరకు జట్టును ప్రకటించాడు. వచ్చే నెలలో జరిగే ఆసియా కప్‌లో ఆడే జట్టును ప్రకటించేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది. మరో నాలుగైదు రోజుల్లో జట్టు ప్రకటన ఉండనుంది. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తన అంచనాను ప్రకటించాడు. ఇందులో భారత టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తోపాటు అనూహ్యంగా రియాన్ పరాగ చోటివ్వడం గమనార్హం. టీ20లు అంటే కేవలం బాదుడు కాదు. పరిస్థితికి తగ్గట్టుగా ఆడాలి. శుభ్‌మన్ గిల్‌ను తీసుకోవడానికి కారణం ఉంది. మైదానం నలువైపులా బంతిని పంపించడం అతడి స్పెషాలిటీ. ఐపీఎల్లో చూస్తే ప్రతి సీజన్లోలోనూ గిల్ భారీగానే పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. 160 స్ట్రయిక్ రేట్‌తోనూ పరుగులు రాబట్టాడు. అందుకే, గిల్‌కు టీ20 జట్టులో చోటు ఇవ్వాల్సిందే. కేఎల్ రాహుల్ చాలా మంచి ఆటగాడే. కానీ, అతడిని తీసుకోవడంలేదు. వికెట్ కీపర్ గా రిషబ్ పంత్‌నే తీసుకుంటా. ఒకవేళ అతడు లేకపోతే మాత్రం కేఎల్ సరైన ఆప్షన్.. అని భజ్జీ వెల్లడించాడు. హర్భజన్ జట్టు ఇదీ: యశస్వి జైస్వాల్, అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్య, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్.

**రింకుకు కష్టమేనా?**

ఐపీఎల్లో ఒకే ఓవర్లో ఐదు సిక్సులు కొట్టిన రింకు సింగ్ భారత జట్టులోకి దూసుకొచ్చాడు. కొన్నాళ్లపాటు అదిరే ఆటతో అభిమానులను ఆకట్టుకున్నాడు. కానీ, ఇప్పుడు మాత్రం పెద్దగా ఫామ్‌లో లేనట్లున్నాడు. దీంతో ఆసియా కప్‌లో అతడికి చోటు దక్కడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పుడు హర్భజన్ సింగ్ కూడా తన టీమ్ రింకుకు అవకాశం ఇవ్వలేదు. మాజీ సెలెక్టర్ ఒకరు ఇదే అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. ఆసియా కప్ కోసం ఆగస్ట్ 19న బీసీసీఐ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.



## ఆస్ట్రేలియన్ క్రికెట్ దిగ్గజం బాబ్ సింప్సన్ కన్నుమూత

ఆస్ట్రేలియన్ క్రికెట్ దిగ్గజాల్లో ఒకరైన బాబ్ సింప్సన్ శనివారం సిడ్నీలో 89 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. మాజీ టెస్ట్ కెప్టెన్, ఆస్ట్రేలియా తొలి పూర్తికాల కోచ్‌గా విశేష సేవలందించిన సింప్సన్ మరణవార్తను క్రికెట్ ఆస్ట్రేలియా అధికారికంగా ప్రకటించింది.



దీనిపై స్పందించిన క్రికెట్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో జరగబోయే తొలి వన్డేలో ఆట ప్రారంభానికి ముందు నిశ్శబ్దంతో, నలుపు బ్యాడ్జీలు ధరించి నివాళులు అర్పించనున్నట్లు తెలిపింది. రోజర్ బాడ్లీ సింప్సన్ పేరుతో జన్మించిన బాబ్, కేవలం 16 ఏళ్ల వయస్సులోనే న్యూసౌత్ వేల్స్ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అడుగుపెట్టారు. తర్వాత ఆయన 62 టెస్టులు ఆడి 4,869 పరుగులు చేసి, సగటు 46.81తో 10 శతకాలు, 27 అర్ధశతకాలు నమోదు చేశారు. ఓ మ్యాచులో అత్యధిక వ్యక్తిగత స్కోరు 311 పరుగులు. 1964లో ఇంగ్లాండ్‌పై ఓ అద్భుతమైన ఇన్నింగ్స్ రూపంలో అది గుర్తుండిపోయింది.

## సచిన్ బెస్ట్ బ్యాటర్.. కలిస్ అద్భుతమైన క్రికెటర్



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్ రౌండర్ జాక్వెస్ కలిస్‌పై ఆస్ట్రేలియా ఆటగాడు స్టీవ్ స్మిత్ ప్రశంసలు కురిపించాడు. సుదీర్ఘ ఫార్మాట్లో టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అత్యుత్తమ బ్యాటర్ అంటూ పొగిడాడు. అలాగే దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జాక్వెస్ కలిస్ అద్భుతమైన క్రికెటర్ అని ప్రశంసించాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్మిత్ మాట్లాడుతూ.. నా దృష్టిలో సచిన్ తెండూల్కర్ అత్యుత్తమ బ్యాటర్, కానీ.. జాక్వెస్ కలిస్ అద్భుతమైన క్రికెటర్.. అని చెప్పుకొచ్చాడు.

సచిన్ టెండూల్కర్ 2013లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 200 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడిన సచిన్ 15,921పరుగులు చేశాడు. అందులో 51 సెంచరీలు, 68 అర్ధసెంచరీలున్నాయి. 248 నాటౌట్.. అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. అలాగే 463 వన్డేలు ఆడిన సచిన్.. 18,426 పరుగులు సాధించాడు. అందులో 49 శతకాలు, 96అర్ధశతకాలున్నాయి. 200నాటౌట్.. వ్యక్తిగత అత్యధిక స్కోర్. ఐపీఎల్లో 78మ్యాచ్‌లు ఆడిన సచిన్.. ఈ టోర్నీలోనూ ఒక సెంచరీ చేశాడు. 13 అర్ధశతకాలు సాధించాడు. మొత్తంగా 2334 పరుగులు చేశాడు..

దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్ 2014లో రిటైర్ అయ్యాడు. 166 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన అతడు 13,289 పరుగులు చేశాడు. అందులో 45శతకాలు, 58 అర్ధశతకాలున్నాయి. 224 అతడికి ఈ ఫార్మాట్‌లో వ్యక్తిగత అత్యధిక స్కోర్. 328వన్డేలు ఆడిన కలీస్ 11,579 పరుగులు చేశాడు.ఇందులో 17సెంచరీలు, 86 హాఫ్ సెంచరీలున్నాయి. 139 అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. అలాగే టెస్టుల్లో 292వికెట్లు. వన్డేల్లో 273 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

ఇప్పటికే వన్డేలకు తన రిటైర్మెంట్ ప్రకటించిన ఆసీస్ క్రికెటర్ స్టీవ్ స్మిత్.. ప్రస్తుతం టీ20, టెస్ట్ ఫార్మాట్లో కొనసాగుతున్నాడు.ఇప్పటి వరకు 119 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన అతడు.. 10,477 పరుగులు చేశాడు. ఇందులో 36 సెంచరీలు, 43 హాఫ్ సెంచరీలున్నాయి. 239..అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్.అలాగే 170 వన్డే మ్యాచ్లో 5800 రన్స్ సాధించాడు. ఈ ఫార్మాట్లో అతడికి 12 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలున్నాయి. 164 అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్.

## కన్మణిగా ప్రియాంక ఇలా..

పవన్‌కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ప్రియాంక మోహన్ పోషిస్తోన్న కణ్మని పాత్రను పరిచయం చేస్తూ పోస్టర్ వదిలారు. ఓజెస్ గంభీరగా పవన్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం విడుదల చేసిన ప్రియాంక లుక్ చూస్తుంటే, ఓజీ ఫ్లాష్బ్యాక్ సంబంధించిన సన్నివేశాల్లో ఉంటుందని తెలుస్తోంది. ప్రియాంక చీరకట్టులో విడుదల చేసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. అంతేకాదు చిత్ర బృందం మరో సర్ప్రైజ్ కూడా ఇచ్చింది. సెకండ్ సింగిల్ ప్రోమోను త్వరలో విడుదల చేయనున్నట్టు తెలిపింది. డీవీవీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.




## బౌన్సయిన చెక్కులెన్నో..



యాంకర్‌గా ఉన్న సమయంలో పారితోషికాలు ఇవ్వకుండా ఎగవేయడం ఒక ఎత్తయితే.. గట్టిగా అడిగితే తనపై దుష్ప్రచారం చేసేవారిని వ్యాఖ్యాత ఉదయభాను గుర్తు చేసుకున్నారు. సత్యరాజ్‌తో కలిసి ఆమె కీలక పాత్రలో నటించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన చిత్రం 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో సత్యరాజ్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. గతాన్ని గుర్తు చేసుకుంటూ.. వివిధ షోలకు యాంకర్‌గా చేసిన చెక్‌లు బౌన్స్ అవ్వగా, ఇప్పటికీ తన దగ్గరే ఉన్నట్టు తెలిపారు. వాటితో ఇంటికి తోరణాలు కట్టొచ్చని సరదాగా వ్యాఖ్యానించారు. తనకు టెలివిజన్ షోలకన్నా కూడా ఈవెంట్సుకు వెళ్లినప్పుడే సరిగా డబ్బులు వచ్చేవని, వాటితోనే జీవితంలో నిలదొక్కుకున్నట్టు వివరించారు.

బడ్జెట్‌ను బట్టే పారితోషికం..

సినిమా కథ, బడ్జెట్‌ను బట్టి తన పారితోషికం ఉంటుందని నటుడు సత్యరాజ్ తెలిపారు. "సినిమా ఫీల్డుకు వచ్చి 47 ఏళ్లు అయింది. తొలినాళ్లలో విలన్‌గా 75 సినిమాలు చేశా. 100కు పైగా చిత్రాల్లో హీరోగానూ చేశా. చాలా సమయాల్లో పారితోషికాలను వదులుకున్నా. ముఖ్యంగా హీరోగా చేసినప్పుడు ఆ సినిమాల విడుదల కోసం అప్పులు చేసిన సందర్భాలూ ఉన్నాయి. ఇప్పుడు నేను క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చేస్తున్నా. రెమ్యునరేషన్ విషయంలో ఎందుకు వెనక్కి తగ్గాలి? అయితే, ప్రాజెక్ట్ మొదలవక ముందే చర్చిస్తే పారితోషికం తక్కువైనా ఫర్వాలేదు. అలాగే, సినిమా బడ్జెట్, నా పాత్ర నిడివిబట్టి కూడా రెమ్యునరేషన్ ఉంటుంది.అప్పుడు 'బాహుబలి'కి ఇప్పుడు 'బార్బరిక్'కి ఒకే పారితోషికం తీసుకోలేను కదా అన్నారు.

## రూపాయి కూడా తీసుకోలేదు



రజనీకాంత్ ప్రధాన పాత్రలో వచ్చిన 'కూలీ' సినిమా ప్రకటించిన నాటినుంచి అతిథి పాత్రలో కనిపించిన ఆమిర్ ఏకంగా రూ.20 కోట్లు తీసుకున్నారని జోరుగా ప్రచారం జరిగింది. వీటిని టీమ్ ఖండించినప్పటికీ ఫుల్‌స్టాప్ పడలేదు. తాజాగా ఆమిర్ ఓ ఇంటర్వ్యూలో తన పారితోషికంపై స్పందించారు. రజనీతో స్క్రీన్ పంచుకోవడమే తనకు కోట్ల రూపాయలతో సమానమన్నారు. దానికి మించిన విలువైనదేదీ ఉండదన్నారు. "ఈ సినిమా కోసం నేను రూపాయి కూడా తీసుకోలేదు. రజనీకాంత్‌పై నాకున్న ప్రేమ. అభిమానానికి వెలకట్టలేరు. ఆయనతో కలిసి తెరపై కనిపించడమే నాకు పెద్ద రివార్డు. ఇందులో నేను అతిథి పాత్రలో మాత్రమే కనిపించాను. రజనీకాంత్, నాగార్జునలే అసలైన హీరోలు. 'కూలీ' సినిమా చూసేందుకు ప్రేక్షకులు ఈ స్థాయిలో ఆసక్తి చూపిస్తున్నారంటే అది వారిని చూసేందుకే.. నా కోసం కాదు" అని చెప్పారు. దీంతో గత కొన్ని రోజులుగా ప్రచారమవుతోన్న ఆయన రెమ్యునరేషన్ వార్తలకు చెక్ పడినట్లైంది. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో దాహా అనే పాత్రలో ఆమిర్ ఖాన్ కనిపించారు. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 151కోట్లు వసూళ్లు చేసినట్టు నిర్మాణ సంస్థ తెలిపింది.

## ఓటీటీ కోసం ఎదురుచూపు..

ప్రస్తుతం ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సందడి చేస్తున్న రెండు పెద్ద చిత్రాలు కూలీ, వార్-2 ప్రేక్షకులను అలరిస్తున్నాయి. దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'కూలీ' యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇక ఈ సినిమాలో భారీ క్యాస్టింగ్ నటించడంతో సినిమాలో వారి పర్ఫార్మెన్స్ చూసేందుకు ప్రేక్షకులు థియేటర్లకు వెళ్తున్నారు. మరోవైపు హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించిన స్పై సీక్వెల్ చిత్రం 'వార్ 2'ని ప్రేక్షకులు ఆదరించారు. అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన వైల్డ్ యాక్షన్ డ్రామాకు బాక్సాఫీస్ దగ్గర వసూళ్లు బాగానే ఉన్నాయి. ఇక ఈ రెండు చిత్రాల ఓటీటీకి సంబంధించి ప్రేక్షకులు ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, ఈ రెండు సినిమాలూ 8 వారాల థియేట్రికల్ రన్ తర్వాతే ఓటీటీలోకి వస్తాయని తెలుస్తోంది. కాగా, వార్ 2 చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్.. కూలీ చిత్రాన్ని నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. మరి ఈ చిత్రాలు ఓటీటీలకు ఎప్పుడు వస్తాయనేది అధికారికంగా తెలియాల్సి ఉంది.




## ఆ బాధను చెప్పుకోలేం!

నెలసరి సమయంలో ఉండే బాధ, ఇబ్బందులు సామాన్య మహిళలకే కాదు.. సెలబ్రిటీలకూ తప్పవన్నారు నటి, ఎంపీ కంగనా రనౌత్. వారు కూడా ఈ సమస్యలకు అతీతం కాదన్నారు. సినీ రంగం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన కంగనా తాజాగా ఈ రెండు రంగాలను పోలుస్తూ మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యను పంచుకున్నారు. "ఈ రెండు రంగాలు పూర్తిగా భిన్నమైనవి. ఇండస్ట్రీలో హీరోయిన్స్‌కు కారవాన్లు ఉంటాయి. అవుట్ డోర్ చిత్రీకరణల సమయంలో ప్రత్యేకమైన సదుపాయాలు కూడా చిత్రబృందం ఏర్పాటు చేస్తుంది. దాంతో పీరియడ్స్ సమయంలో మరింత శ్రద్ధ తీసుకునే వీలుంటుంది. వాష్‌రూంకు వెళ్లే సదుపాయం ఉంటుంది. విశ్రాంతి కూడా తీసుకోవచ్చు. అవసరం అనుకుంటే టీంతో చెప్పి మినరల్ వాటర్‌ను కూడా వేడి చేసి ఉపయోగించుకోవచ్చు. కానీ, ఇప్పుడు నేను ఉంటోన్న రంగం పూర్తిగా వేరు. ఒక్కోసారి పర్యటనలో భాగంగా రోజుకు 12 గంటలు ప్రయాణించాల్సి వస్తుంది. కనీసం టాయిలెట్‌కు వెళ్లడానికి కూడా ఉండదు. నాకే కాదు.. ఇతర ఎంపీలకు కూడా ఇదే సమస్య ఉంది. అందరూ అనుకునేంత చిన్న ఇబ్బంది కాదిది. పెద్ద విపత్తుతో పోల్చొచ్చు. దీన్ని వర్ణించడం కూడా అసాధ్యం" అని తెలిపారు. 2006లో సినీ రంగ ప్రవేశం చేసిన కంగనా ప్రస్తుతం ఇటు సినిమాలను అటు రాజకీయాలను బ్యాలెన్స్ చేస్తున్నారు. తన నటనతో నాలుగు జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న ఈ నటి.. 2024లో భాజపా తరపున హిమాచల్ ప్రదేశ్‌లోని మండీలో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు.



## హనుమ పాత్ర అదృష్టం..

బాలీవుడ్ డైరెక్టర్ నితేశ్ తివారీ 'రామాయణ' పేరిట ప్రతిష్ఠాత్మకంగా ఓ ప్రాజెక్టు రూపొందిస్తున్నారు. ఇందులో హనుమంతుడి పాత్రలో కనిపించనున్న బాలీవుడ్ నటుడు సన్నీదేవోల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో అప్‌డేట్ పంచుకున్నారు. "హనుమంతుడి పాత్ర పోషిస్తుండటం ఆనందంగా ఉంది. ఇది చాలా ఉత్సాహంతో పాటు సరదాగానూ సాగుతుంది. నా పాత్ర చిత్రీకరణ ఇంకా ప్రారంభించలేదు. త్వరలోనే షూటింగ్ చేయనున్నారు. భారీస్థాయిలో రూపొందిస్తున్నారు. నాకు ఎంత ఆసక్తి ఉందో అంత భయం కూడా ఉంది. ఎందుకంటే ఇలాంటి పాత్రలు సవాలుగా ఉంటాయి. అందులో జీవించాలి. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతి పంచేందుకు చిత్రబృందమంతా నిరంతరం శ్రమిస్తోంది. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా దీన్ని రూపొందిస్తున్నారు. రామాయణంలాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుంది. ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుంది" అని చెప్పారు. అలాగే, రణ్‌బీర్‌పై సన్నీ ప్రశంసలు కురిపించారు. అతడు గొప్ప నటుడని.. రాముడి పాత్రకు వంద శాతం న్యాయం చేశారని తెలిపారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో సుమారు రూ.4వేల కోట్లతో ఈ ప్రాజెక్టు తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్ బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.